


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 25, ఫిబ్రవరి 2026


# ఉద్రిక్తత



8 లో..

- ఖమ్మం వెలుగుమట్లలో ఉద్రిక్త అడ్మాస్ఫియర్
- మోహరించిన వేలాదిమంది పోలీసులు
- అర్హులైన పేదలకు
- ఇండస్థలాలు చూపాలంటున్న విపక్షాలు
- తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశాల మేరకు వెలుగు మట్ల భూములు స్వాధీనం
- మీడియా సమావేశంలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి వెల్లడి

ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.. ఇప్పుడు ఎన్నికలే లేవు. ఎన్నికల 144 సెక్షన్ అంతకన్నా లేదు కదా అనుకుంటున్నారా..? అవునండి మీరు అనుకున్నట్లు ఎన్నికల వాతావరణం లేదు.. 144 సెక్షన్ అంతకన్నా లేదు.. కానీ భూదాన యజ్ఞ బోర్డులో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆక్రమణదారులు భూములలో నివాసాలు ఏర్పరచుకున్నారనే అంశంపై ప్రభుత్వం కదిలిందనేది సమాచారం..

ఖమ్మం సూర్య ప్రతినిధి

# అడవిని అటవీశాఖ అధికారులే నాశనం చేసారు

- ఇసుక కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకు చెట్లను నేలమట్టం చేశారు
- ఈనెల 28 న ఆదివాసీ సంఘాలతో ఎఫ్డిఓ కార్యాలయం ముట్టడి
- తుడెందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి

మణుగూరు ఆర్‌సి,సూర్య (మేజర్‌న్యూస్)- అడవుల రక్షించాల్సిన అటవీశాఖ అధికారులే అడవిని భక్షిస్తున్నారని..ఇసుక ర్యాంపుల కోసం అడవిని నరికేస్తున్నారని తుడుండెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి అన్నారు.మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అడవులు ఆదివాసీల జీవనాధారమని కాకుండా ఆదివాసీల సంస్కృతి, ఆత్మగౌరవానికి ప్రతీకలన్నారు.





2 లో..

## ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- సీఎస్ రామకృష్ణ రావు
- ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ
- ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్




8 లో..

## సైబర్ క్రైమ్ ముఠా అరెస్ట్

- 14 మంది అరెస్ట్, 8 మంది పరారీ.
- ప్రెస్ మీట్ లో ఏసీపీ వసుంధర యాదవ్.



2

# అంతరించిపోతున్న అటవీ సంపద



2 లో..

- వెంటనే చర్యలు తీసుకోండి
- "అమ్మ" ఆకలి అని అడగలేని అడవి జీవులు
- ఆకలి, దాహం,తీర్చే పలసాయ మొక్కలను ఖాళీ భూముల్లో పెంచండి

అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్)-అశ్వాపురం రేంజ్ పరిధిలో అధిక భాగం ఏజెన్సీ ప్రాంతమే. ఒకప్పుడు సుసంపన్నంగా ఉన్న అడవులు క్రమంగా అంతరించిపోతూ, మిగిలిన భూములు కూడా ప్రమాదంలో పడుతున్నాయి. అడవిలో సహజ ఆహార వనరులు తగ్గిపోవడంతో పక్షులు, జంతువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. "అమ్మ" అని అడగలేని ఆ మూగజీవాలకు కనీస ఆహారం కూడా దొరకని పరిస్థితి నెలకొంది.



# ఉద్రిక్తత...









వెంటనే ఆక్రమణలను ఖాళీ చేయాలని ప్రభుత్వం ఆదేశించగా.. అంతే తడవుగా అధికారులు పోలీసులు ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ఆక్రమణదారులను ఖాళీ చేయించే పనిలో పడ్డారు.. దీంతో అర్హులైన నిరుపేదలు గత అనేక ఏండ్లుగా ఇక్కడ నివాసం ఏర్పాటు చేసుకుని తమ జీవనోపాధి కోసం అప్పులు సప్పులు చేసి తాము నిర్మించుకున్న గూడు చెదిరిపోయిందని ఆవేదనతో చేసేదేమీ లేక కట్టడాలను కూల్చడానికి వచ్చిన అధికారులు, పోలీసులకు తమ ఆవేదనను వెలిబుచ్చారు.. అనేక గంటలపాటు అక్కడ పరిస్థితి ఉద్రిక్త కరంగా మారింది..ఖమ్మం నగరం విస్తరిస్తుండడంతో పాటు కూతవేటు దూరంలో ఖమ్మం

జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టరేట్ సముదాయం చెంతన గల వెలుగుమట్ల వినోబా నగర్ ప్రాంతంలో గల నిరుపేదల స్థితి అగమ్య గోచరంగా మారింది. భూదాన్ యజ్ఞ బోర్డు భూమి అని ప్రభుత్వం నిర్ధారించి ఆక్రమణదారులను తక్షణమే ఖాళీ చేయాలంటూ పలు జిల్లాల నుంచి పోలీసులు భారీగా మోహరించి ఇక్కడ అనేక ఏళ్లుగా నివాసం ఉంటున్న నిరుపేదలు తమకు నిలువ నీడ, గూడు లేకుండా పోయిందని తాము ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదని వాపోతూ... పోలీసులతో జిల్లా ప్రభుత్వ అధికారులతో తమ ఆవేదనతో కూడిన వాగ్వాదానికి దిగారు.. ఈ ప్రభుత్వ భూముల్లో సుమారు గత 10 ఏళ్ల క్రితమే కొందరు కన్ను వేసి ఇతర పార్టీల పేరుతో అమాయక నిరుపేదలను బురిడీ కొట్టించి గుడిసెలు వేయించారని ఆరోపణలు సైతం ఉన్నాయి..?

# రూ.547 కోట్ల సైబర్ స్కాము



కల్లూరు మేజర్ సూర్య న్యూస్: సంబంధించి ఈ ఏడాది జనవరి 11న వీయం బంజర్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో ప్రధాన నిందితుడు ఉడతనేని వికాస్ చౌదరిని అరెస్టు చేసి సత్తుపల్లి కోర్టులో హాజరుపరచి రిమాండ్కు తరలించినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. మంగళవారం సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సోమవారం సైబర్ నేరంలో మోసపోయిన ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని చెప్పారు.దర్యాప్తులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామానికి చెందిన ఉడతనేని వికాస్ చౌదరి, అతని భార్య బొప్పన నాగప్రియ, అడపా రామ వెంకట చరణ్ చౌదరి అలియాస్ చరణ్ కలిసి 2020 నుంచి ఆన్లైన్ గేమింగ్, బెట్టింగ్, స్టాక్ మార్కెట్ ట్రేడింగ్, క్రిప్టోకరెన్సీ పేర్లతో మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించామని తెలిపారు. విదేశాల్లో ఉన్న కొందరితో కలిసి కాల్ సెంటర్లు నడుపుతూ దేశంలోని ప్రజలకు ఫోన్ చేసి అధిక లాభాలు వస్తాయని నమ్మబలికేవారని చెప్పారు. ఆసక్తి చూపిన వారిని టెలిగ్రాం గ్రూపుల్లో చేర్చి వివిధ లింకులు, క్యూఆర్ కోడ్లు పంపి వారి బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు మోసపూరితంగా తీసుకునేవారని వెల్లడించారు. అదేవిధంగా స్టాక్ ట్రేడింగ్ చేస్తున్నట్లు చెప్పి పలువురి పేర్లతో బ్యాంకుల్లో కరెంట్ ఖాతాలు తెరవించుకుని, ఖాతా తెరిచిన వారికి నెలకు రూ.50 వేల జీతం, ఒక్క ఖాతాకు రూ.20 వేల ప్రోత్సాహకం ఇస్తామని చెప్పేవారని తెలిపారు. చరణ్ ద్వారా మొత్తం 22 మందితో ఖాతాలు తెరవించుకుని వారికి ఒక్కొక్కరికి రూ. 10 వేలిచ్చి, తాను రూ.20 వేల కమిషన్ తీసుకున్నట్లు విచారణలో ఒప్పుకున్నాడన్నారు. సమాచారం మేరకు సోమవారం రాత్రి 12 మందిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామని, మొత్తం 14 మందిని రిమాండ్కు తరలించామని చెప్పారు. అరెస్టైన వారిలో ఉడతనేని వికాస్ చౌదరి, అడపా రామ వెంకట చరణ్ చౌదరి, అడపా సూర్యవెంకట తరుణ్, సారపు అనిరుద్, పోట్రు వంశీ, పోట్రు చైతన్య సాయి, దోసపాటి నవీన్, నల్లబోతుల భవాని సత్య శేఖర్, కాపుగంటి జోగేంద్ర శేషు, దేవుళ్ల వేణు, మామిడిశెట్టి సాయికుమార్, పటాన్ ఇమ్రాన్ ఖాన్, ఉప్పతల గోపి, దొబ్బల వెంకటేష్ ఉన్నారని తెలిపారు. ఇంకా బొప్పన నాగ ప్రియ, ఇస్లావత్ లక్ష్మీ కళ్యాణం, శీలం వేణుగోపాలరావు, నల్లగుల శ్వేత, వీరంశెట్టి వంశి, బిల్లా సాయి తరుణ్, సంగం ప్రవీణ్ కుమార్, భూక్య తరుణ్ పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని ఏసీపీ పేర్కొన్నారు.



## అడవిని అటవీశాఖ అధికారులే నాశనం చేసారు



ఇసుక ర్యాంపుల కోసం నిబంధనలను తుంగలో తొక్కి వేలాది చెట్లను అక్రమంగా నరికిన ఘన చరిత్ర మణుగూరు ఫారెస్ట్ అధికారులదే అన్నారు.పేదవాళ్ళు కట్టెలు కొట్టుకున్నా.. పశువులను అడవిలో మేపుకున్నా కూడా కేసులు పెట్టే ఫారెస్ట్ అధికారులు..ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా అడివిని నాశనం చేసే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు.అడవుల నాశనం వల్ల భవిష్యత్తు తరాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు.అటవీశాఖ అధికారుల అక్రమాలను ఎండగట్టేందుకు ఈ నెల 28 వ తేదీన మణుగూరు ఎఫ్ డి ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఫారెస్ట్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో అఖిల పక్ష సంఘాలు,ఆదివాసీ సంఘాలు ఐక్యంగా ముందుకు రావాలని కోరారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి మాట్లాడుతూ తప్పుడు నివేదికలతో ప్రభుత్వాన్ని, కోర్టులను మోసం చేసారని, అవకాశం ఉంటే మణుగూరు ప్రజలను కూడా మోసం చేసి మణుగూరును కూడా ఆక్రమిస్తారా అని ప్రశ్నించారు.శనివారం జరగబోయే అటవీశాఖ కార్యాలయం ముట్టడికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ సంఘాలు ఐక్యంగా రావాలని పిలుపునిచ్చారు.అలాగే అటవీశాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బడా బాబుల ఇసుక ర్యాంపుల కోసమే పచ్చని చెట్లను నరికి అక్కడ నివసించే అటవీ జంతువులకు నీడ లేకుండా చెల్లా చెదరయ్యే విధంగా వ్యవరించిన మణుగూరు అటవీశాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ డిమాండ్ చేశారు.ఈ నెల 28 న జరిగే మణుగూరు ఎఫ్డిఓ కార్యాలయం ముట్టడికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సరోజ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల , కన్నాపురం వసంత,డేరంగుల సుజాత , రెడ్డి బోయిన రేణుక, కన్నాపురం శైలజ, లక్కింశెట్టి హేమలత తదితరులు పాల్గొన్నారు.

## అడవిని అటవీశాఖ అధికారులే నాశనం చేసారు

**–లెక్కలకే పరిమితమా ప్లాంటేషన్?**

అటవీశాఖ అధికారులు వివిధ రకాల బ్యాంబూ, నార వేప, మద్ది వంటి మొక్కలను నాటుతున్నా, జంతువులకు ప్రత్యక్షంగా ఆహారం అందించే పలసాయ మొక్కలు, పండ్ల చెట్లు తక్కువగా ఉన్నాయని పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ ప్రదేశాల్లో పలసాయ, నేరేడు, ఉసిరి, జామ వంటి ఆహార వనరుల మొక్కలను పెద్ద ఎత్తున నాటాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

–వానరాల దాడులు... ప్రజల ప్రాణాలు ముప్పులో

అడవిలో ఆహారం, నీరు లేక వేల సంఖ్యలో వానరాలు పల్లెల్లో, పట్టణాల్లోకి ప్రవేశిస్తున్నాయి. రైతులు, బాటసారులు, ఇళ్లలో నివసించే వారిపై దాడులు పెరుగుతున్నాయి. అనేకమంది గాయాలతో ఆసుపత్రిపాలవుతున్నారు. యాంటీ రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాల్సి వస్తోంది. రేబిస్ వంటి ప్రాణాంతక వ్యాధి సోకితే ప్రాణాపాయం తప్పదు.ప్రతి సంవత్సరం లక్షల రూపాయల ప్రభుత్వ నిధులు వైద్యం, వ్యాక్సినేషన్ కోసం ఖర్చవుతున్నాయి. ఇది అటవీ నిర్వహణలో లోపాల ఫలితమా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**–నీటి వనరుల పునరుద్ధరణ అత్యవసరం**

అడవుల్లో చెరువులు, కుంటలు పునరుద్ధరించాలి. వేసవిలో ప్రత్యేకంగా నీటి తొట్టెలు ఏర్పాటు చేసి జంతువులకు తాగునీరు అందించాలి. అడవిలోనే ఆహారం, నీరు లభిస్తే జంతువులు గ్రామాల వైపు రావాల్సిన అవసరం ఉండదు.

**–అధికారులకు ఘాటైన హెచ్చరిక**

అడవులను కాపాడటం కేవలం బాధ్యత కాదు,అది భవిష్యత్తు తరాల పట్ల ఉన్న కర్తవ్యము. 2026-27 అటవీ శాఖ ప్లానింగ్‌లో కంపా నిధులు మంజూరు చేసి, అంతరించిపోతున్న అటవీ జీవరాశులను రక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.అడవులు నశిస్తే జంతువులు నశిస్తాయి... జంతువులు నశిస్తే ప్రకృతి సమతుల్యత కోల్పోతుంది... చివరికి మానవ మనుగడకే ముప్పు ఏర్పడుతుంది.అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి, భూములను, జంతువులను, జీవ వైవిధ్యాన్ని కాపాడాలి వేదాలు విద్యావంతులు పర్యావరణ ప్రేమికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# సీఎం కప్ విజయాలు జిల్లాకు గర్వకారణం

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర యువజన సర్వీసులు మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు సాధించిన విజయాలు జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ పోటీలలో జిల్లా నుండి పాల్గొన్న క్రీడాకారులు వివిధ క్రీడా విభాగాలలో ప్రతిభ కనబరచి మొత్తం 54 పతకాలు సాధించడం విశేషమని అన్నారు.మంగళవారం ఐడీఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజేతలను అభినందించి, వారి కృషిని ప్రశంసించారు. క్రీడాకారులు సాధించిన 15 బంగారు, 19 వెండి, 20 కాంస్య పతకాలు జిల్లాకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయని తెలిపారు. ముఖ్యంగా అథ్లెటిక్స్ విభాగంలోనే 31 పతకాలు సాధించడం జిల్లాలో క్రీడా అభివృద్ధి దిశగా సానుకూల పరిణామమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన యువ క్రీడాకారులు కూడా సమానంగా ప్రతిభ చాటుకోవడం అభినందనీయమని, క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందుతాయన్నారు. క్రీడలు విద్యతో పాటు సమాన ప్రాధాన్యత పొందాలని, పాఠశాల స్థాయిలోనే ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. క్రీడాకారుల విజయాలలో కోచ్‌లు, శిక్షకులు, పాఠశాలల ప్రిన్సిపాళ్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారుల సహకారం ప్రశంసనీయమని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో కూడా జిల్లా క్రీడాకారులు రాణించేలా అవసరమైన శిక్షణ, మౌలిక వసతులు కల్పించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి యం. పరంధామ రెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నరేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనురాధ, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, కొమరారం వెంకటనారాయణ (ఏఎన్ఓ, ట్రైబల్ వెల్ఫేర్), బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ మట్టపర్తి రమేష్, టైక్వాండో సెక్రటరీ రమేష్, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ వెంకటరామిరెడ్డి, మంజీలాల్ (పీడీ), నాగలక్ష్మి (పీడీ), చైతన్య (పీడీ), వాసు, నాగేందర్, నాగరాజు, మాలికార్జున్, గిరిప్రసాద్, కావేటి రమేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులారా స్పందించండి..

**-పది రోజులుగా మంచినీరు లేదు**
**-మండుటెండలో బిందెకు రూ.10లు**
**-ట్యాంకర్‌తోనైనా సరఫరా చేయండి**





అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని మొండికుంట గ్రామపంచాయతీ పరిధిలో గత పది రోజులుగా మంచినీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండుటెండలో తాగునీటి కోసం మహిళలు బిందెలతో క్యూలో నిలబడాల్సి వస్తోంది. ప్రతి ఇంటికి కుళాయిలు ఉన్నా వాటిలో నీరు రాకపోవడంతో ఒక బిందెకు రూ.10 చెల్లించి వాటర్ ప్లాంట్‌ల వద్ద కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. రోజువారీ కూలీలు, రైతులు నీటి కోసం వేచిచూడడమే సగం రోజును వృథా చేసుకుంటున్నారు.తరచూ రిపేర్లు, సమయపాలన లేకుండా నీటి విడుదల, ఫిర్యాదులకు స్పందన లేకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. నెలలో రెండుసార్లు ఇదే సమస్య పునరావృతమవుతుండటం పర్యవేక్షణలో లోపాన్ని సూచిస్తోంది. ఏప్రిల్, మే నెలల తీవ్ర వేసవి ముందు పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా ప్రారంభించాలి, శాశ్వత మరమ్మతులు పూర్తి చేసి సమయపాలనతో నీరు విడుదల చేయాలి. ప్రజా సమస్యల పరిష్కారంపై పారదర్శక సమాచారం ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్‌ను సన్మానించిన మాంటిసోరి పాఠశాల యజమాన్యం



ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)-ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికై పదవీ బాధ్యతలు స్వీకరించిన దొడ్డ కిరణ్ మిత్ర దానియల్‌ను స్థానిక మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల చైర్మన్ జోష్ నెడుతోండం, డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ లు మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కిరణ్ మిత్ర మాట్లాడుతూ తాను ఈ పాఠశాలలో 17 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నానని, ఇప్పటివరకు తనకు అన్ని విధాల సహకరించిన స్కూల్ యాజమాన్యానికి, తన తోటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. యజమాన్యం తనను సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా పిల్లలు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, తద్వారా తల్లిదండ్రుల ఆశలు కూడా ఫలిస్తాయని ఆమె అన్నారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, అందుకు అనుగుణంగా తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఆమె కోరారు. ముఖ్యంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అంకుటితో దీక్ష పట్టుదలతో పరీక్షలు రాసి మంచిర్యాంకు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 15వ అవార్డు కౌన్సిలర్ సోనీ బాయ్ కోరి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి తదితరులు

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను అన్నపురెడ్డిపల్లి పోలీసులు మంగళవారం పట్టుకున్నారు.మండల కేంద్రంలోని శివాలయ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున అన్నపురెడ్డిపల్లి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ కారం పెద్దిరాజు, యజమాని సిద్దిల వెంకటేష్ పై కేసు నమోదు చేశామని ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.

## ఈనెల 2న జరగనున్న ఉచిత కంటి వైద్య శిబిరానికి పెన్షనర్లు తరలిరావాలి

**- విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి భూషణ్ రావు..**



భద్రాచలం ఆర్ సి సూర్యా (మేజర్ న్యూస్ ):- మెడివిజన్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరశ్ నిర్వహించబడుతుందని విశ్రాంతి ఉద్యోగుల అధ్యక్షులు జి.భూషణ్ రావు ఒ ప్రకటనలో తెలిపారు.. ఈనెల 27న, భద్రాచల పట్టణం కూనవరం రోడ్డులో ఉన్న పెన్షనర్స్ కార్యాలయం యందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు కంటి ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందని, కనుక ఈ శిబిరమునకు పెన్షనర్లు అందరూ తమ ఈ హెచ్ ఎస్ హెల్త్ కార్డు,ఆధార్ కార్డు తమ వెంట తీసుకుని శుక్రవారం కార్యాలయంలో జరగబోయే కంటి వైద్య శిబిరానికి హాజరు కావాలని ఆయన కోరారు.. ఈ నేపథ్యంలో కంటి శస్త్ర చికిత్స కు వెళ్లే పెన్షనర్లు కు ఉచితశ్ గా ప్రయాణ ఖర్చులు ,మందులు భోజన సదుపాయం సమకూర్చబడునని , ఈ ఉచిత కంటి వైద్య శిబిరమును పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని టీ,ఎస్, జి,ఆర్,ఈ,ఏ భద్రాచలం యూనిట్ అధ్యక్షులు జి,భూషణ్ రావు, కార్యదర్శి కె మధుసూదన్ రావు తెలియజేశారు.

## డివిజన్ ప్రజల ఆదరాభిమానాలకు రుణపడి ఉంటాం

**-కార్పొరేటర్ మునిగడప పద్మ**

కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్)- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామవరం 16వ డివిజన్‌లో అంబేద్కర్ చమన్ నెహ్రూ బస్తీ ఏరియాలోని ప్రజలు 16 వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ, వెంకటేశ్వర్లు దంపతులను ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన సభలో మునిగడప పద్మ మాట్లాడుతూ 16వ డివిజన్ ప్రజల ఆదరాభిమానాలకు, ఆప్యాయతకు, వారు గత మూడు పర్యాయాలు తమకు ఇచ్చిన విజయానికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. రానున్న ఈ ఐదు సంవత్సరాల్లో డివిజన్ ప్రజల కష్టసుఖాల్లో, వారికి ప్రభుత్వం నుండి రావలసిన సంక్షేమ ఫలాల విషయంలో కూడా అందుబాటులో ఉండి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. 16వ డివిజన్ ను అభివృద్ధిలో నడిపించడానికి స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా సహకారాన్ని తీసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ సన్మాన కార్యక్రమం లో శాంతక్క, ఎన్ సరోజిని ,కరుణమ్మ, కంచర్ల రవి, లీల, సారయ్య ,పద్మ, సంగీతరావు, క్రిస్టఫర్, కన్నమ్మ ,రాజేశ్వరి, రాధ, దొంగ హేమలత, సింధు, బస్తి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రక్షణ కరువు



ఇల్లందుఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–నాగల్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొంతమంది దుండగులు సాకలి సామాజిక( బిసి) వర్గానికి చెందిన కుటుంబాన్ని దేవాలయ ప్రవేశ నిరాకరించి పసిపిల్ల మరణానికి కారకులైనారని, వారినీ వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంతెన వసంతరావు డిమాండ్ చేశారు.అగ్రవర్ణాలకు చెందిన ఆధిపత్య వర్గాల దాడిని హేయమైన చర్యగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకత్వం భావిస్తుందనీ, మల్లన్న జాతర సందర్భంగా ఒక వెనుకబడిన వర్గానికి చెందిన కుటుంబాన్ని దేవాలయంలోకి ప్రవేశించకుండా అడ్డుపడడం వారిపై కులపరంగా దాడి చేయడం ప్రస్తుత తెలంగాణలో జరుగుతున్న పరిమాణాలపై ప్రభుత్వం నిమ్మకు నేరెత్తుగా ఉండడం దుర్మార్ చర్యగా భావిస్తామని అన్నారు. ఈ దాడిలో రెండు నెలల పసికందు కూడా ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమైన ఘటన దీన్ని బుద్ధి జీవులు ప్రజాసామికవాదులు మేధావులు సామాజిక చైతన్యం కలిగిన ప్రతి ఒక్కరూ ఖండించాల్సిందిగా కోరారు. నిందితులపై కఠిన చర్య తీసుకోవాలని ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు వసంతరావు మాదిగ డిమాండ్ చేశారు. ఈ ఘటనలో గాయపడిన కుటుంబానికి కోటి రూపాయలు తక్షణమే హార్దిక సాయి అందించి ఆ కుటుంబంలో ఒక ఉద్యోగం కల్పించి అవసరమైతే ఆ కుటుంబానికి ఒక ఎకరం భూమి కేటాయించి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు తెలంగాణలో మరో మారు పునరావతం కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు సంఘటతమై బాబాసాహెబ్ కల్లు కన్నా స్వేచ్ఛ సమానత్వ రాజ్యాధికారం కోసం మనమందరం కలిసికట్టుగా పోరాడి బహుజన రాజ్యాధి కోసం సిద్ధపడాలని ప్రజలను ప్రజాస్వామిక వాదులను కోరారు.

# అభివృద్ధి పనులలో జాప్యం వద్దు

–ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలి
–సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే సూచన





మణుగూరు ఆర్సి,సూర్య(మేజర్ న్యూస్)– పినపాక నియోజకవర్గంలోని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.మంగళవారం మణుగూరు ప్రజా భవన్ లో అన్ని విభాగాల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో పంచాయితీ రాజ్ , ఇరిగేషన్, రోడ్, బిల్డింగ్స్,ఐటిడిఏ, ట్రైబల్ వెల్ఫేర్, పబ్లిక్ హెల్త్ శాఖలు మరియు తెలంగాణ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ సొసైటీకి చెందిన అధికారులతో సమావేశం నిర్వహించారు.నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రతి శాఖలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకున్నారు.ప్రస్తుతం పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, ఎప్పటికల్లా పూర్తి చేయగలరు, పెండింగ్‌లో ఉన్న పనులు ఏవి, కొత్తగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటి వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.ప్రతి శాఖ అధికారి తమ పనుల పూర్తి తేదీలను స్పష్టంగా తెలియజేయాలని ఆదేశిస్తూ, నిర్ణయించిన గడువులోపు పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశం ద్వారా అభివృద్ధి పనుల్లో వేగం పెంచి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో సమీక్ష కొనసాగిందని తెలిపారు. ఈ సమీక్ష కార్యక్రమంలో అన్ని ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన ఈఈలు,డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# గిరిజన విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

–పండిట్స్,పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలి



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– గిరిజన సంక్షేమ విద్యారంగ ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మండల పరిధిలోని అనంతోగు బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో భాషా పండితుల, పిఈటిల పోస్టులను వెంటనే అప్గ్రేడ్ చేసి వారికే పదోన్నతులు ఇవ్వాలని, సిఆర్టిలకు, డైలీ వేజ్ వర్కర్లకు మినిమం టైమ్ స్కేల్ ఇచ్చి వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని, వారికి ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో 317 అలాకేషన్లలో స్థానికత కోల్పోయిన వారికి షరతులతో కూడిన డిప్టేషన్లకు కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలోని ఖాళీలను పరిగణించాలని,అన్ని కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని,అన్ని ప్రాథమిక పాఠశాలలకు పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని, సర్వీస్ పర్సన్లను నియమించాలని, ఆశ్రమ ఉన్నత పాఠశాలలకు అన్ని రకాల గ్రాంట్లు విడుదల చేయాలని, గిరిజన సంక్షేమ శాఖలో కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించి ఉపాధ్యాయులకు గ్రేడ్ వన్ హెచ్డబ్ల్యుఓ,ఎటిడిఓ, డిటిడిఓ,డిడిలుగా ప్రమోషన్లలో అవకాశాలు కల్పించాలని,అన్ని ఆశ్రమ ఉన్నత పాఠశాలలకు హెచ్డబ్ల్యుఓ పోస్టులు మంజూరు చేయాలని, అన్ని వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేసి అన్ని జిల్లాలలో ఒకే విధమైన పరిపాలన పర్యవేక్షణ అకడమిక్ విధానం అమలు చేయాలని, గిరిజన సంక్షేమ శాఖలో ప్రత్యేక టిఆర్టిని నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 26న ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం ఎదుట, మార్చి 10న కమిషనర్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం హైదరాబాద్ ఎదుట టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కలదని, ఈ నిరసన ప్రదర్శనలలో ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, సిఆర్టిలు, డైలీ వేజెస్ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ భద్రమ్మ, కృష్ణ, సాంబశివరావు, లక్ష్మి, రాంబాబు,సిహెచ్ స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఉపాధి హామీ కూలి మృతి...



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్)– ఉపాధి హామీ పనికి వెళ్లే క్రమంలో దారి మధ్యలో గుండెపోటు రావటంతో కూలి మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలో జరిగింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని రాజాపురం గ్రామానికి చెందిన శనగారాపు పుల్లయ్య (55) మంగళవారం ఉదయం భార్యతో కలిసి ఉపాధి హామీ పనికి వెళుతున్న క్రమంలో బహిర్భూమికి వెళ్తున్నానని భార్యకు చెప్పి పక్కనున్న తోటలోకి వెళ్ళాడు, అక్కడే గుండెపోటు రావడంతో అక్కడికక్కడే పుల్లయ్య మృతి చెందాడు. మృతుడు గత కొంతకాలంగా ఇంటి వద్దనే చర్చిని ఏర్పాటు చేసి పాస్టర్‌గా పనిచేస్తూ కూలీగా జీవనం సాగిస్తున్నారు. పుల్లయ్య హఠాత్ మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య, కొడుకు, కుమార్తె ఉన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ శివ



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– పేద– మధ్య తరగతి ప్రజలకు ఉచిత నేత్ర వైద్య శిబిరం ఎంతగానో దోహదపడుతుందని సర్పంచ్ కారం శివ అన్నారు. మండల పరిధిలోని పెంట్లం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం శ్రీ భవాని కంటి వైద్యశాల (కల్లూరు) బృందం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ కారం శివ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ శిబిరంలో గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కంటి చత్వారం, కంటి దురదలు, కంటి నొప్పులు పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి వైద్య శిబిరాలు తరచూ ఏర్పాటు చేస్తూనే ఉంటామని, గ్రామ ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భూపతి నరసింహారావు, ఈడూరి దేవి బాల కిరణ్ శర్మ, సంతోష్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు..

# చందా నాయక్ మృతికి బీఆర్ఎస్ నాయకుల సంఘీభావం

–కుటుంబాన్ని పరామర్శించిన కాపు సీతాలక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండలంలోని ఎన్‌కే నగర్ (బాదావత్ తండా) సర్పంచ్ శ్రీకాంత్ తండ్రి చందా నాయక్ మంగళవారం అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు.చందా నాయక్ పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన తనయుడు సర్పంచ్ బాధవత్ శ్రీకాంత్ ను ఓదార్చి.. ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులైన మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, సీతారాములును ఓదార్చారు.నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు సాగర్ మల్హోత్రా, గుణ చరిత్, మల్లెల స్వప్న, బత్తుల మధుచంద్, సింధు తపస్వి, గుగులోత్ రాంబాబు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లెల రవిచంద్ర, వీరన్న, శంకర్, మంజుల, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.



# సైన్స్ తోనే సమాజ ప్రగతి

- సైన్స్ క్విజ్  వలన ఎన్నో లాబాలు.
- సత్తుపల్లి ఎంవీఐ రాజశేఖర్.
- విశ్వశాంతిలో  సైన్స్ వారోత్సవాలు.




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి, సమాజ ప్రగతికి  సైన్స్ ఎంతగానో దోహద పడుతుందని సత్తుపల్లి మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం (ఫిబ్రవరి 28) పురస్కరించుకొని విశ్వశాంతి విద్యాలయంలోఈ నెల 19 నుంచి  సైన్స్ పట్ల విద్యార్థులకు అవగాహన పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం " సైన్స్ క్విజ్ " నిర్వహించారు. విజేతలకు బహుమతులు అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ... సైన్స్ క్విజ్  వలన శాస్త్రీయ జ్ఞానం పెరుగుతుంది. విద్యార్థులలో శాస్త్ర విషయాలపై అవగాహన, జ్ఞానం, ఆసక్తి, కుతూహలం పెరుగుతుందన్నారు.క్విజ్ వల్ల  కొత్త విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తి కలుగుతుంది. పోటీ భావన పెరుగుతుందన్నారు. చదువు సరదాగా సాగుతుంది.  విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి  నాగేశ్వరరావు మాట్లాడుతూ... సైన్స్ క్విజ్‌లో పాల్గొనడం వలన ఆత్మవిశ్వాసం,  వేగంగా ఆలోచించే సామర్థ్యం పెరుగుతుందన్నారు. ప్రశ్నలకు త్వరగా సమాధానం చెప్పడం ద్వారా మెదడులో  చురుకుదనం పెరుగుతుం దన్నారు .సైన్స్ శాస్త్రవేత్తల గురి ంచి అవగాహన కలుగుతుంది. విద్యార్థులు ప్రముఖ శాస్త్రవేత్తల గురుంచి  తెలుసుకుంటారు.సైన్స్ క్విజ్ వలన చదువు సరదాగా,  ఆసక్తిగా మారుతుందన్నారు . సైన్స్ క్విజ్ నిర్వహించడం వలన భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ప్రేరణనిస్తుంద ్నారు . ఈ పోటీలు నిర్వహిస్తున్న టీచర్లు  శారద, అనిల్,  నరేంద్రలను స్కూల్ యాజమాన్యం నాగేశ్వరరావు,  సత్యనారాయణ  అభినందించారు .

# రాబోయే రోజుల్లో మనమే అధికారంలోకి వస్తాం

- మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన బిఆర్ఎస్ నాయకులకు సన్మానం చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి పట్టణంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన బీఆర్ఎస్ కౌన్సిలర్‌లను మంగళవారం నాడు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే  సండ్ర వెంకట వీరయ్య ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికార పార్టీ ఎన్నో అడ్డంకులను  ధైర్యంగా పోరాడి విజయం సాధించిన ఆరుగురు కౌన్సిలర్‌లను అభినందించి గెలుపు అంచుల వరకు చేరుకుని స్వల్ప తేడాతో ఓడిన అభ్యర్థులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. ఓటమికి నిరాశ చెందకుండా మరింత కష్టపడి పనిచేయాలని, రాబోయే రోజుల్లో మనమే అధికారంలోకి వస్తామని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, స్థానిక నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రజకచిన్నారి బేబీ మౌనిక మృతికి నిరసనగా శాంతియుత ర్యాలీ

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**




నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామంలో మల్లన్న స్వామి జాతరలో జరిగిన అగ్రవర్ణ దాడిలో అసువులు బాసిన చిన్నారి బేబీ మౌనిక మృతికి నిరసనగా సత్తుపల్లి పట్టణంలో మంగళవారం రజక సంఘం అధ్యక్షుడు విరివాడ నాగభూషణం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ర్యాలీ చేపట్టిన రజకులు రింగు సెంటర్ మీదగా బాలాజీ థియేటర్, పాత సెంటర్ నుండి చాకలి ఐలమ్మ విగ్రహం వద్దకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చిన్నారి ఆత్మకు శాంతిని కోరుతూ కొవ్వొత్తులు వెలిగించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు నారాయణవరపు శ్రీనివాస్,విరివాడ నాగభూషణం, నిమ్మటూరి రామకృష్ణ, పాలకొల్లు శ్రీనులు  మాట్లాడుతూ అగ్రకుల సర్పంచ్ అహంకారంతో చేసిన దాడిలో అభం శుభం తెలియని చిన్నారి మృతి చెందడం బాధాకరమని, చిన్నారిని హత్య చేసిన అగ్రకుల పెత్తందారులపై తెలంగాణ పోలీస్ ఇప్పటివరకు కేసులు నమోదు చెయ్యకపోవడం హేయమైన చర్య అన్నారు. తక్షణమే అగ్రకుల పెత్తందారి సర్పంచ్, హత్య,దాడిలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై హత్య కేసుతో పాటు అటెం టు మర్డర్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతం అవుతాయని హెచ్చరించారు. త్వరలోనే బాధిత కుటుంబాన్ని కలుసుకొని సంఘీభావం తెలుపుతామని, ఈ విషయంపై ఎంతవరకైనా పోరాడడానికి సత్తుపల్లి రజక సంఘం సిద్ధంగా ఉందని హెచ్చరికలు జారీ చేశారు. చాకలి ఐలమ్మ  వారసులమని పోరాటంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ప్రస్తుతం శాంతియుతంగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని దోచులను కఠినంగా శిక్షించకుంటే రానున్న రోజులలో ఉద్యమం తీవ్రతరమవుతోందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బెల్లంకొండ రాము,పంతంగి నరసింహారావు, పంతంగి మారుతి, ఈలప్రోలు రామ్మూర్తి, చింతల సత్యనారాయణ,కోటా సత్యనారాయణ, నిమ్మగడ్డ శ్రీకాంత్, తెలగారపు అప్పారావు, మరికంటి శ్రీను,టోపి శ్రీను కందుకూరి మారేశ్వరరావు,తెలగారపు సతీష్, రేగళ్ళ నాగేశ్వరరావు,గజ్జల శ్రీను,రాయల కోటేశ్వరరావు,కావేటి అప్పారావు, పంతంగి చెన్నకేశవ, రేగుమూడి  చెన్నారావు,గుంపర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**







మంగళవారం నాడు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే పట్టా రాగమయి దయానందం సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ సుమలత వేణు పలు శుభ కార్యక్రమంలో  పాల్గొనడం జరిగింది. స్థానిక లలిత కుమారి హాస్పిటల్ రోడ్ లో శ్రీ ఆంజనేయ స్వామి గుడి లో పూజా కార్యక్రమం లో పాల్గొని భక్తులు తో కలిసి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించి ఆకుటి బాబురావు, మంగతాయారు  కుమార్తెవధువు చి " మానస వివాహం సంద ర్భంగా వారిని ఆశీర్వదించి డి ఎన్  చారికి ఇటీవల గుండె కు స్టంట్ వెయ్యగా వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పరిశీలించినారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారం, కౌన్సిలర్ విరివాడ అపర్ణ భూషణం,కౌన్సిలర్ హకీమ్,సీనియర్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య,సత్తుపల్లి పట్టణ కౌన్సిలర్స్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పసికందు మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

## –బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర శివాలయం లో కొంతమంది వ్యక్తుల ఘాతుకానికి బలై 2నెలల చిన్నారి మరణానికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించి,భవిష్యత్ లో ఇటువంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల (ఆర్జేసి) కృష్ణ డిమాండ్ చేశారు.మంగళ వారం ఖమ్మం లో జరిగిన బీసీ కుల సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ దళిత,బీసీ కుటుంబాలకు చెందిన భార్యా,భర్తల పై కిరాతకంగా దాడి చేసి,చిన్నారి మరణానికి కారణమైన వారిపై ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని,బీసీ ల రక్షణకు చట్టం చేయాలని డిమాండ్ చేశారు.బాదితుల పక్షాన నిలబడి వారికి అండగా నిలవాల్సిన పోలీసులు వారిపైనే కేసులు పెట్టడం శోచనీయం అన్నారు.చిన్నారి మృతికి కారణం అయిన వారిని శిక్షించే వరకు బీసీ సంఘాలు బాధిత కుటుంబానికి అండగా ఉంటాయని స్పష్టం చేశారు. చిన్నారి మృతి పై,గుడిలో జరిగిన ఘటన పై కుమ్మెర గ్రామం వెళ్ళి విచారణ చేసిన బీసీ కమిషన్ కు ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా సంఘటన కు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించేలా కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల నాయకులు కూరాకుల నాగభూషణం,బొమ్మా రాజేశ్వర రావు, కత్తి నెహ్రూ, దొడ్డా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో యువకుడు మృతి

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఎదులాపురం మున్సిపాలిటీ  30డివిజన్లోని డిబిఆర్ నగర్ వన్ కు చెందిన పాలవాయి యోనా తాను (34) గుండెపోటుతో మంగళ వారం హఠాన్ మరణం చెందాడు. గత రెండు రోజులుగా చాతిలో నొప్పితో బాధపడుతున్న సదరు యువకుడు అక్కడి స్థానిక ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నాడు. ఈ క్రమంలో ఇంటికి వచ్చిన సదరు యువకుడు అదే నొప్పితో బాధపడుతుండగా... ఖమ్మం నగరంలోని ఓ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మరణించాడు. మృతుడికి భార్య , ఐదు సంవత్సరాల ఒక కుమార్తె, ఆరు నెలల కుమారుడు ఉన్నారు. కాగా రోజు ఎంతో ఉత్సాహంగా కనిపించే యువకుడు ఒక్కసారిగా కానరాని లోకాలకు వెళ్లడంతో కుటుంబ సభ్యులు, కాలనీవాసులు కన్నీటి సంద్రంలో మునిగిపోయారు.

# పెన్షనర్ల బకాయిలకై 20 వేల కోట్లు కేటాయించాలి

## -వయో వృద్ధులైన పెన్షనర్ల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యతే

## -ఎస్జిపిఏటి రాష్ట్ర కార్యదర్శి మేరిఏసుపాదం





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

2024మార్చి నుండి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిల చెల్లింపులకై రానున్న బడ్జెట్ లో ఇరవై వేల కోట్లు కేటాయించాలని ఎస్జిపిఏటి రాష్ట్ర కార్యదర్శి విమేరిఏసుపాదం డిమాండ్ చేసారు.పెన్షనర్ల బకాయిలు, పెన్షనర్లకు నగదురహిత వైద్యసేవలు, పెండింగ్ డిఆర్ మంజూరు, వెల్ నెస్ సెంటర్లలో మెరుగైన వైద్యసేవలు తదితర డిమాండ్స్ పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) పిలుపు మేరకు మంగళవారం నాడు రెండోరోజు దీక్షలను మేరిఏ సుపాదం ప్రారంభించి మాట్లాడారు.ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అధ్యక్షతన జరిగిన పెన్షనర్ల రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పెన్షనర్ల వరుస మరణాలకు ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయం అన్నారు.రెండోరోజు మహిళా పెన్షనర్లు నిరాహార దీక్షలో కూర్చొనగా పెద్దసంఖ్యలో పెన్షనర్లు హాజరయ్యారు.పెన్షనర్ల న్యాయమైన సమస్యలు సత్వరం పరిష్కరించాలని, పెన్షనర్ల బకాయిల చెల్లింపునకై బడ్జెట్ లో నిధులు కేటాయించాలని, ఉద్యోగ విరమణ బకాయిలు అందక పదుల సంఖ్యలో పెన్షనర్లు మరణించారని, ప్రభుత్వం తక్షణం స్పందించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరావు, జిల్లా అధ్యక్షులు రంజాన్, టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు పి. నాగిరెడ్డి,జిటిఏ నాయకులు నాగయ్య, టాప్రా నాయకులు రవికుమార్ తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ముందుగా ఈమధ్య కాలంలో పెన్షన్ బకాయిలు రాక మరణించిన పెన్షనర్ల చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు.వయోవృద్ధులైన సీనియర్ పెన్షనర్లు కూతురు కృష్ణమూర్తి (80),కల్వకుంట్ల హనమంతరావు(75),పసుమర్తి రామచంద్రరావు (76) పెన్షనర్ల రిలేనిరాహార దీక్షలకు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో రాయలరవికుమార్, విద్యాసాగర్,, కృష్ణకుమారి, పెదమళ్ళ సత్యనారాయణ,రామకోటేశ్వరరావు, రాధాకృష్ణ మూర్తి, ప్రసాదరావు, సుధాకర్, లక్ష్మసుజాత, అంజలి, అన్నమ్మ, ఉషారాణి, ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇండ్ల కూల్చివేతను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- సీపీఐ(ఎం) నాయకుల అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి మచ్చ**

**- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

నగరంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదల గుడిసెల కూల్చివేతను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. పదేళ్లుగా అక్కడే నివసిస్తూ జీవనం సాగిస్తున్న వందలాది పేద కుటుంబాల ఇళ్లను భారీ పోలీస్ బలగాలతో కూల్చివేయడం అమానుషమని ఆయన పేర్కొన్నారు. నివాస హక్కు ప్రతి పౌరుడి మౌలిక హక్కు అని, ఆ హక్కును రక్షించాల్సిన ప్రభుత్వం పేదలను రోడ్డున పడేయడం అన్యాయమని విమర్శించారు. ఇండ్ల కూల్చివేతను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా ఆందోళన చేసిన సిపిఎం నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్భందించడం అక్రమ చర్య అని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేయడం ప్రతి ఒక్కరికీ ఉన్న హక్కు అని, ఆ హక్కును అణగదొక్కడం ప్రభుత్వం నిరంకుశ వైఖరిని చూపిస్తోందన్నారు. అరెస్టు చేసిన నాయకులు, కార్యకర్తలను వెంటనే షరతుల్లేకుండా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేద కుటుంబాలందరికీ స్థలాలు కేటాయి ంచాలని, డబల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు తాత్కాలిక నివాసం, ఆహారం, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని అన్నారు .పేదల హక్కుల కోసం సిపిఎం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, న్యాయపరంగా మరియు ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నున్నా నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలి

**- సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్**

**- 28, 30 , 32 డివిజన్ల సిపిఐ కౌన్సిలర్లకు ఘన సన్మానం**





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజలిచ్చిన విశ్వాసాన్ని కౌన్సిలర్లు నిలబెట్టుకోవాలని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మంగళవారం ఎదులాపురం మున్సిపాలిటీ 32వ డివిజన్లోని సింహాద్రి నగర్ లో 28 30 32 డివిజన్లో సిపిఐ కౌన్సిలర్లు దండి రంగారావు దండి శ్రీజ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... ప్రజలు భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా ఇచ్చిన గెలుపును అవార్డుకే కాకుండా ఇతర ప్రాంత కమ్యూనిస్టు ప్రజల సౌకర్యార్థానికి కృషి చేయాలన్నారు. తమ పార్టీ పట్ల ప్రజలు చూపించిన ఆధార అభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. తప్పకుండా మా కౌన్సిలర్లు ప్రజల తలలో నాలుకల పిలిస్తే పలుకుతారని తెలిపారు. అలాగే మున్సిపాలిటీ నుంచి నిధులు తీసుకువచ్చే వార్డులను అభివృద్ధి పథంలో చెప్పన్నా నడిపిస్తారన్నారు. మున్ముందు కూడా ప్రజలు భారత కమ్యూనిస్టు పార్టీకి సహకారం ఇవ్వాలన్నారు. అనంతరం సింహాద్రి నగర్ కాలనీవాసులు తమ ప్రాంతంలో నెలకొని ఉన్న సమస్యలపై సభ ముఖంగా ఏ కరువు పెట్టారు. వెంచర్ లోకి వచ్చే రోడ్డు మినహాయిస్తే అన్ని మట్టి రోడ్లు, డ్రైనేజీ మంచినీటి పైపులు లేవన్నారు. ఈ సమస్యను పరిష్కారం చేపించాల్సిందిగా కౌన్సిలర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# నేటి నుండే ఇంటర్మీడియట్ పరీక్షలు

**- ఐదు నిమిషాల ఆలస్యం పద్ధతి సడలింపు.**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర పరీక్షలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఉదయం తొమ్మిది గంటల నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలలో ఐదు నిమిషాలు ఆలస్యమైతే పరీక్షలకు నిరాకరణ సడలించడంతో దూరప్రాంతాల విద్యార్థిని విద్యార్థులకు ఊరటను కలిగించింది. కళాశాల ప్రిన్సిపల్ వివరాల ప్రకారం పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి156 మంది విద్యార్థులు, టేకులపల్లి మోడల్ స్కూల్ నుంచి 240 మంది విద్యార్థులు సంవత్సరం పరీక్షలకు హాజరు కానున్నారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో ప్రభుత్వ కళాశాల నుండి 96, టేకులపల్లి మోడల్ స్కూల్ నుంచి 240 విద్యార్థులు హాజరు కానున్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గాలి దుమారానికి నేలకొరిగిన మొక్కజొన్న పంట



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

అకాల వర్షంతో పాటు ఒక్కసారిగా గాలి దుమారా రావడంతో మండలంలోని పలు గ్రామాలలో సాగు చేస్తున్న మొక్కజొన్న పంట నేలకొరిగింది.గత రెండు రోజుల నుండి బంగాళాఖాతంలో పెరిగిన అల్పపీడనం వల్ల తెలంగాణలోని పలు జిల్లాలో సోమవారం రాత్రి ఒక్కసారిగా గాలి వీచడంతో మండలంలోని కొత్త కాచారం,పాత కాచారం, తో పాటు తీగల బంజర,తుమ్మలపల్లి,రామ నరసయ్య నగర్,చిన్న మొనగాల గ్రామాలలో నేలకొరిగిశీది.తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాతా సుధాకర్ రావు రైతులతో కలిసి మొక్కజొన్న చెనులను మంగళవారం ఆయన పరిశీలించారు.చేతికొచ్చే సమయంలో అకాల వర్షం,గాలి దుమారం వల్ల నేలకొరిగిన మొక్కజొన్న పంట వల్ల ఒక్కో రైతు రూ 40నుండి 50 వేల వరకు పెట్టుబడితో నష్టం వాటిల్లిందని నేలకొరిగిన మొక్కజొన్న చూసి రైతులు అందోళ్లన పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం అంచనా వేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రత్యామ్నాయని చూపకుండా భూదాన భూమిలో ఇండ్లు కూల్చివేత అన్యాయం

**-అర్హులైన బాధితులకు స్థలాలు కేటాయించాలి.**

**-సిపిఐ (ఎం ల్ ) మాస్ లైన్**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

నగరంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదల గుడిసెల కూల్చివేతను అన్యాయమని సీపీఐ(ఎంల్ ) మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ నగర కార్యదర్శి శోభ , ఖండించారు. భారీ పోలీస్ బలగాలతో మోహరించి కనీసం సామాన్లు సర్దుకునే సమయం కూడా ఇవ్వకుండా ఖాళీ చేయించడం సరైంది కాదన్నారు. కనీసం అర్హులైన పేదలకు ప్రత్యామ్నాయని చూపకుండా ఏకపక్షంగా పేదలను నడిరోడ్డుపై తీసుకురావడం అన్యాయం అన్నార. కొంతమంది కోర్టు కేసుల పేరిట ఈ ఇళ్ల లో నివాసముంటున్న పేదల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తూ అడిగిన వారిపై దాడులు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన పేద కుటుంబాలందరికీ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు తాత్కాలిక నివాసం, ఆహారం, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలన్నారు.

# పేదల గుడిసెల కూల్చివేత అమానుషం

**- మాజీ ఎంపీ నామ**
**-ప్రత్యామ్నాయ నివాసం కల్పించకుండా కూల్చివేతలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం - మాజీ ఎంపీ నామ**
**-పేదల వేదనకు ప్రభుత్వం బాధ్యత వహించాలి - మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నగర కార్పోరేషన్ పరిధిలోని వెలుగుమట్ల భూదాన్ భూములల్లో నివసిస్తున్న వందలాది పేదల గుడిసెలను కూల్చివేయడం అత్యంత దురదృష్టకరమని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఆక్షేపించారు. ఏళ్ల తరబడి అక్కడ నివసిస్తూ జీవనోపాధి సాగిస్తున్న పేద కుటుంబాలకు ముందస్తు గా ప్రత్యామ్నాయ నివాసం కల్పించకుండా గుడిసెలను కూల్చివేసి వారిని రోడ్డున పడవేయడం అత్యంత దుర్మార్గమైన చర్య" అని నామ ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులు చేసి, చెమటోడ్చి కట్టుకున్న పేదల ఇళ్లను క్షణాల్లో నేలమట్టం చేయడం పేదల గుండెలను పగలగొట్టే చర్య అని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ కూల్చివేత సమయంలో మీడియాను కూడా రానివ్వకుండా అడ్డుకోవడం, పారదర్శకత లేకుండా చర్యలు చేపట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. పేదలపై



ఇలాంటి కఠిన చర్యలు తీసుకోవడం సరైంది కాదని, ప్రభుత్వానికి బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు.
భూదాన్ భూములల్లో నివసిస్తున్న వారి వివరాలు సమగ్ర సర్వే నిర్వహించి, అర్హులైన ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు లేదా స్థలం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.
పేద ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ నిలబడతుందని, వారి హక్కుల కోసం పోరాడతామని నామ స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో అభివృద్ధి అవసరం ఉన్నప్పటికీ, అది పేదల జీవితాలను ఛిన్నాభిన్నం చేసేలా ఉండకూడదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఖమ్మం భూదాన్ భూముల్లో పేదల గుడిసెల కూల్చివేత

**- కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం : మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్..**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఖమ్మం కలెక్టరేట్ పరిధిలోని వెలుగుమట్లలో ఉన్న 60 ఎకరాల భూదాన్ భూముల్లో పదేళ్లుగా నివసిస్తున్న సుమారు 600 పేద కుటుంబాలపై వేలాది మంది పోలీసులతో దాడి చేసి, జేసీబీల సహాయంతో గుడిసెలను కూల్చివేయడం అమానుషం, క్రూరం, ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచే చర్య అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పదేళ్లుగా అక్కడే నివసిస్తూ తమకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ఈ విధంగా ప్రతాపం చూపించడం కాంగ్రెస్ ప్రభుత్వ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని మండిపడ్డారు. హైకోర్టు స్టే పేరుతో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు లబ్ధి చేకూర్చేందుకు స్వయంగా మంత్రి రంగంలోకి దిగి పోలీస్ బలగాలను దుర్వినియోగం చేయడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు.భూదాన్ భూములపై ఎప్పటినుంచో కన్నేసిన జిల్లా మంత్రి సన్నిహితులు వాటిని ఆక్రమించుకునేందుకు



తెల్లవారుజామునే భారీ పోలీస్ బలగాలతో పేదల ఇళ్లను ఖాళీ చేయించడం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. ఇళ్లు కూల్చివేసి నిరాశ్రయులను రోడ్డుపైకి నెట్టివేయడం మానవత్వాన్ని మరిచిన చర్యగా వారు అభివర్ణించారు.బీఆర్ఎస్ పార్టీ ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నదని స్పష్టం చేస్తూ, మాజీ శాసన సభ్యుడిగా, మాజీ జిల్లా మంత్రిగా ప్రజల తరపున అండగా తాను నిలుస్తూ న్యాయపరంగా మరియు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అధికారం ఉందని పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని విర్రవీగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన సమయంలో తగిన గుణపాఠం చెప్పక మానరని స్పష్టం చేశారు. వెంటనే కూల్చివేతలను నిలిపివేసి, అర్హులైన పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేసి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# పేదల గుడిసెలు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా?

**- భూదాన్ భూముల్లో ప్రభుత్వ చర్యను ఖండించిన ఎంపీ రవిచంద్ర**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఖమ్మం నగర శివారులోని భూదాన్ భూముల్లో పదేళ్లుగా నివాసం ఉంటున్న పేదల గుడిసెలను కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా కూల్చి వేయడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండిచారు. అక్కడ నివాస ముంటున్న సుమారు 600 పేద కుటుంబాలపై వందలాది మంది పోలీసులు, పదుల సంఖ్యలో జేసీబీలు, ట్రాక్టర్లతో తెల్లవారు జామున్నే దాడి చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అని ప్రగల్భాలు పలికే కాంగ్రెస్ నేతలు.. పేదల ఇల్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ప్రభుత్వం దుర్మార్గంగా విరుచుకుపడటం ద్వారా కాంగ్రెస్ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని మండిపడ్డారు. గుడిసెల తొలగింపును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, బాధితులకు అండగా ఉంటామని ఎంపీ రవిచంద్ర హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలపై నిజంగా సానుభూతి ఉంటే తక్షణమే అక్కడి అర్హులైన పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేయాలని వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు.

## సింగరేణి -కామేపల్లి మండలాలలో పామాయిల్ సాగు చేసే

# రైతుల సమావేశం భాషిత్ నగర్‌లో నిర్వహించారు..

-రైతులకు ఆయిల్ ఫామ్ సాగు బడి లాభాల బాట..ఆయిల్ పేట్ ఉద్యానవన శాఖల అవగాహన సదస్సు...సైంటిస్టులు, అధికారులు.., ఐదు సంవత్సరాలు రైతు సాగు చేస్తే.. ఆ తర్వాత.. రైతులను 25 సంవత్సరాలు సాతుంది.. పామ్ ఆయిల్ పంట దిగుబడి వలన రైతుకు పెన్షన్ లాగా ప్రతి నెల..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణిటకారేపల్లి కామేపల్లి ఫిబ్రవరి 24ఉపామ్ ఆయిల్ రైతుల సమావేశం మంగళవారం మంగళ వారం జరిగింది.. పామ్ ఆయిల్ పంట సాగు ఐదు సంవత్సరాలు మీరు కష్టపడితే ఉద్యోగస్తులు రిటైర్ అయితే ప్రతి నెల పెన్షన్ వస్తుది..అలానే ఐదు సంవత్సరాలు. .కాపాడగలిగితే.. తర్వాత ప్రతినెల రైతుకు పెన్షన్ లాగా వస్తుంది. జిల్లా ఆయిల్ పేడ్ జిల్లా ఉద్యాన శాఖ అధికారులు పాల్గొని పామాయిల్ సాగును నిలుపుకోవాలని, బోరాను మెగ్నీషియం యూరియా డి ఏ పి పటాస్ సేంద్రియ ఎరువులు పశువుల ఎరువులు ఎకరానికి తగు మోతాదులు మందులను ఎలా వాడాలో రైతులకు తెలియజేశారు. రాబోయే కాలంలో పామాయిల్ రైతులకు మంచి దిగుబడి వచ్చే అవకాశాలు ఉన్నాయని, పాతిక సంవత్సరాలు పంట పండే పామాయిలని. ఉద్యోగాలు చేస్తున్న అధికారులు నెల నెల జీతం ఎలా వస్తుందో అలానే పామాయిల్ తోట ఐదు సంవత్సరాలు సాగు చేసిన తర్వాత ప్రతినెల పామాయిల్ గేలను మార్కెట్లో అమ్ముకుంటే డబ్బులు బ్యాంకులో పడతాయని జిల్లా అధికారులు సైంటిస్టులు రైతులకు




తెలియజేశారు. ఈ పంట పైన పై మం దులు గాని ఎక్కువ ఖర్చుతో కూడుకొని లేదని దొంగలు ఎత్తుకుపోయే పంట కాదు ఈ పామాయిల్ సాగు పంటకు ఎక్కువగా నీరు ఉండాలని సైంటిస్ట్ శ్రీనివాస్ తెలియజేశారు. నీరు లేని భూముల్లో పామాయిల్ వేయకూ డదని రైతులకు సూచించారు. ఈ పంటల పైన కోతులు గాని పక్షులు గాని తినవని ఈ పంటని ఎలుకల వల్ల కాపాడుకోగలిగితే నిజంగా రైతే రాజు అవుతాడని జిల్లా .





# కుమ్మెర పసికందు హంతకులను కఠినంగా శిక్షించాలి

**-పెనుబల్లి అఖిలపక్షం నేతల డిమాండ్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లికార్జున స్వామి జాతరలో పసికందు హత్య చేసిన హంతకులను శిక్షించాలని పెనుబల్లి మండల అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం వీ ఎం బంజర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సమావేశమైన అఖిలపక్ష నాయకులు పసికందు హత్య సంఘటనను తీవ్రంగా ఖండించారు. అగ్రకుల దురహంకారంతో గ్రామంలోని రెడ్డి కులస్తులు గ్రామంలో జరిగే జాతరలో పసికందు తండ్రిని విపరీతంగా కొట్టారన్నారు. ప్రాదేయపడ్డ వారి మాట వినకుండా పసికందును కాలితో తనడంతో మరణించినట్లు పేర్కొన్నారు. హంతకులందరినీ తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు చలమాల విఠల్రావు, పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు కాటినేని శ్రీనివాస రావు, బీసీ సంఘ నాయకులు పంతంగి వెంకటేశ్వరావు,చిట్టిమోతుల కృష్ణ, చక్కిలాలమంగే శ్వరరావు, మాలమహానాడు జాతీయ నాయకులు మేకతొట్టి కాంతయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు తొలిగిపో, దిలీప్ విజయ్ కుమార్, తడకమళ్ళ చిరంజీవి, మారకాల వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

# తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశాల మేరకు వెలుగు మట్ల భూములు స్వాధీనం....



**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
**-ఆక్రమణదారుల సామాగ్రి అంబేద్కర్ భవనంలో భద్రపర్చాం**
**-వెలుగుమట్ల భూదాన్ భూములలో అక్రమ కట్టదాల తొలగింపుపై మీడియా సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశాల మేరకు వెలుగుమట్ల భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెలుగు మట్ల భూదాన్ భూములలో అక్రమ కట్టదాల తొలగింపుపై లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద రావుతో కలిసి మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 1953 లో కలవల రాజా రామారావు సర్వే నెంబర్ 147, 148,149 లో 31 ఎకరాల 7 గుంటల భూమి భూదాన్ ఉద్యమంలో దానం చేశారని తెలిపారు. భూదాన్ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని గమనించిన ఖమ్మం అర్బన్ తహసిల్దార్ 2019 లో ఆక్రమణలు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారని తెలిపారు. ఖమ్మం అర్బన్ తహసిల్దార్ జారీ చేసిన నోటీసులను హైకోర్టులో చాలెంజ్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారని, హైకోర్టు తహసిల్దార్ కు భూదాన్ భూముల అంశంలో జ్యూరిస్డిక్షన్ సరిపోదని తెలుపుతూ తహసిల్దార్ ఆర్డర్ పై స్టే ఇస్తూ పిటిషన్ దారులు ఎట్టి పరిస్థితుల్లో కూడా భూదాన్ భూమి స్వభావాన్ని మార్చడానికి వీలులేదని తెలుపుతూ తీర్పు ఇచ్చిందని తెలిపారు. కొర్లపాటి పరమేశ్వరి మరో 9 మంది పిటిషన్ దారులు కలిసి 2023 లో భూదాన్ భూములలో నిర్మించిన నిర్మాణాలను తొలగించకుండా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్ దాఖలు చేశారని, దీనిపై హైకోర్టు స్పందిస్తూ కోర్టుకు సమర్పించిన పట్టా వివరాలు సరిగ్గా లేవని, భూదాన్ భూములలో పేదలు ఇండ్లు నిర్మించుకున్నట్లు దరఖాస్తు సమర్పించారని, పిటిషన్ దారులకు సంబంధించిన నిర్మాణాలను తొలగించవద్దని, నిర్మాణాలు లేకుండా మిగిలి ఉన్న భూమిలో ఎటువంటి కొత్త నిర్మాణాలు చేపట్టవద్దని స్టేటస్ కో జారీ చేసిందని అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ భూదాన్ యజ్ఞా బోర్డు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టిందని, జనవరి 17, 2026 నాడు సంబంధిత పిటిషన్ దారులకు ఎటువంటి కేటాయింపులు చేయలేదని, 5 ఎకరాలు కేజీబీవీ పాఠశాలకు, 5 ఎకరాలు మోడల్ స్కూల్ కోసం మాత్రమే కేటాయింపులు చేసినట్లు తెల్పిందని అన్నారు. భూదాన్ భూములలో నివసిస్తున్న 308 ఆక్రమణదారులకు వెంటనే ఖాళీ చేయాలని జనవరి 17, 2026 న తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు నోటీసులు జారీ చేసిందని అన్నారు. వెలుగుమట్లలో కొంతమంది ఆక్రమణదారులు 2014 లో తమకు అలాట్మెంట్ వచ్చినట్లు కాగితాలు చూపిస్తున్నారని, రికార్డుల పరిశీలనలో ఎటువంటి అలాట్మెంట్ చేయలేదని తేలిందని తెలిపారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఖమ్మం జిల్లా కలెక్టర్ కు సర్వే నెంబర్ 147, 148, 149 లో 2023లో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల మేరకు రిట్ పిటిషనర్ ఆవుల శిరీష సంబంధించిన నిర్మాణాలు మినహాయించి మిగిలిన భూములు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ఆదేశించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పోలీస్ అధికారుల సహాయంతో వెలుగుమట్ల భూదాన్ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడం, హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేసిన వారి నిర్మాణాలు మినహాయించి మిగిలిన అక్రమ నిర్మాణాలను తొలగింపు చేశామని అన్నారు. వెలుగు మట్ల భూదాన్ భూములలో ఎవరికి ఎటువంటి అలాట్మెంట్ ప్రభుత్వం చేయలేదని , ప్రభుత్వం ఏకపక్షంగా పేదల ఇండ్ల నిర్మాణాలు కూల్చి వేస్తున్నారని సామాజిక మాధ్యమాలలో వస్తున్న వార్తలలో వాస్తవం లేదని, పలు మార్లు రికార్డులు పరిశీలించి విచారణ చేసిన తర్వాత తెలంగాణ భూదాన్ బోర్డు ఆదేశాల మేరకు నేడు ఆక్రమణల తొలగింపు చేపట్టామని అన్నారు. జనవరి 17, 2026 నాడు తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆక్రమణదారులు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేసిందని, ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోమని తెలిపినందున, తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశాల మేరకు వెలుగుమట్ల భూ దాన్ భూములు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడానికి నేడు చర్యలు తీసుకున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు. అట్టి భూములలో కేజీబీవీ, ఆదర్శ పాఠశాల నిర్మాణానికి సంబంధించి కేటాయించిన 10 ఎకరాలు కాకుండా ఎటువంటి కేటాయింపులు చేయలేదని, ప్రస్తుతం ప్రభుత్వం ఆధీనం మాత్రమే చేసుకుందని, ఈ భూమి భవిష్యత్తులో ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు వినియోగించడం జరుగుతుందని అన్నారు. సామాజిక మాధ్యమాలలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని అదనపు కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం నిరాశ్రయులైన వారికి కమ్మవారి సంఘంలో తాత్కాలిక వసతి ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ అన్నారు. భూదాన్ భూముల ఆక్రమణదారుల సామాగ్రి భద్రంగా అంబేద్కర్ భవనంలో స్టోర్ చేశామని, సంబంధిత ప్రజలు ఎక్కడికి ఆ సామాగ్రి తరలించాలంటే అక్కడికి తరలించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద రావు మాట్లాడుతూ భూ దాన్ భూముల కేటాయింపు సంబంధించి ప్రజల నుంచి కొంతమంది అక్రమంగా డబ్బులు వసూలు చేసిన వారిపై కేసులు కూడా నమోదు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పాత్రికేయులకు ఉన్న పలు సందేహాలకు సమాధానాలు తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి...

**-సీఎస్ రామకృష్ణ రావు**
**-ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ,-ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి**
**-పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి**
**-ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్**






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించాలని సి.ఎస్. కే రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సీఎస్, అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె. రామకృష్ణ రావు మాట్లాడుతూ, పరీక్షలు ఎటువంటి రిమార్కులు లేకుండా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశ ద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్ష కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడుతూ, పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా బందోబస్తు తో పటిష్టంగా చేపట్టాలన్నారు. సిబ్బందికి కావాల్సిన అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల రవాణాకు ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహాయించి, ఏ ఒక్కరికి మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రాల లోకి అనుమతించవద్దని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలాక్ట్రానిక్ పరికరాలు, వాచ్ లకు అనుమతి లేదన్నారు. పరీక్షకు గంట ముందు వాష్ రూం లు సానిటేషన్ చేపట్టి, క్షున్నంగా తనిఖీలు చేసి, ఎటువంటి అనుమానిత వస్తువులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరా ఉండాలని, అంతరాయంలేని విద్యుత్ అందించాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు సరిపడ బెంచీలు, ఫర్నీచర్ ఉండాలని, కనీస సౌకర్యాల కల్పన చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా రవాణాశాఖ అధికారి జగదీష్, టిజి ఆర్టీసీ ఆర్ఎం వెంకన్న, మునిసిపల్ కమిషనర్లు మునవర్ అలీ, గురులింగం, సంపత్ కుమార్, రామ్ దుర్గారెడ్డి, నర్సింహ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉదయ భాను అరెస్టుపై డిల్లీలో యూత్ కాంగ్రెస్ నిరసన..

**-నిరసనలో పాల్గొన్న జిల్లా యూత్ అధ్యక్షులు సాయి కుమార్**



**ఖమ్మం సూర్య ప్రతినిధి (మేజర్ న్యూస్)**
ఢిల్లీ లో నిర్వహించిన ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో జరిగిన షర్టలెస్ ప్రొటెస్ట్ గురించి నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయ్ భాను చిబ్ ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేసిన దానిపై యావత్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులతో పాటు ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెజండ్ల సాయి కుమార్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో యూత్ చురుకుగా పనిచేస్తు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తుంటే ఓర్వలేని బిజెపి నాయకత్వం యూత్ ని అణిచేచి వేయాలని చూస్తుందని పేర్కొన్నారు. ఢిల్లీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసే నిరసన కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేజండ్ల సాయి కుమార్ తో పాటు యూత్ నాయకులతో కలిసి ఢిల్లీ లో ఉన్న ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆఫీస్ వద్ద నిరసనలో పాల్గొని"రిలీజ్ ఉదయ్ భాను"అంటూ నినాదాలతో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు.

# చిన్న పత్రికల, నియోజకవర్గ జర్నలిస్టులకు న్యాయం చేయాలి

## -అడిషనల్ కలెక్టర్‌కు టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్ 2843) వినతి

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల మంజూరులో నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లు, చిన్న పత్రికలలో పనిచేస్తున్న విలేఖరులకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలని కోరుతూ టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843 ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, సోమవారం ఖమ్మం కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ, ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న నియోజకవర్గ స్థాయి సీనియర్ రిపోర్టర్లు అక్రిడేషన్ ప్రక్రియలో విస్మరించబడటం బాధాకరమని పేర్కొన్నారు. చిన్న పత్రికలలో పనిచేస్తున్న అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు కొనసాగించాలని, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు కార్డుల మంజూరు ప్రక్రియను నిరంతరంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సమర్పించిన వినతి పత్రంలో నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం, చిన్న పత్రికల విలేఖరులకు సమాన అవకాశాలు కల్పించడం, ఇప్పటికే సేవలందిస్తున్న జర్నలిస్టుల అక్రిడేషన్ రద్దు చేయకుండా పునరుద్ధరణ చర్యలు చేపట్టడం వంటి అంశాలను స్పష్టంగా ప్రస్తావించారు. వినతి పత్రాన్ని స్వీకరించిన అడిషనల్ కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సమస్యను శ్రద్ధగా విని, సంబంధిత అధికారులతో చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల ఆవేదనను సానుకూలంగా పరిగణిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, టీ.బీ.జే.ఎ జిల్లా కోశాధికారి కాసోజు శ్రీధర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, పట్టణ సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, గౌరవరపు జగదీష్, మామిడాల వీరబాబు, ఎలిసెట్టి రామకృష్ణ బాబు, వంగ పుంగమ గౌడ్, కరాటే వేణు, పాగా యేనా, భాగ్యరాజ్, సందీప్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ కమిటీలో టిడబ్ల్యుజేఎఫ్‌కు ప్రాతినిధ్యం కోరుతూ వినతి

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఖమ్మం జిల్లా అక్రిడేషన్ కమిటీలో టిడబ్ల్యుజేఎఫ్‌కు ప్రాతినిధ్యం కల్పించాలని, జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తిని సభ్యుడిగా నియమించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య జిల్లా కలెక్టర్‌కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. జిల్లాలో అక్రిడేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా సాగాలంటే జర్నలిస్టు సంఘాలకు తగిన ప్రాతినిధ్యం అవసరమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లు, చిన్న పత్రికల విలేకరుల సమస్యలను సమర్థవంతంగా కమిటీలో ప్రస్తావించేందుకు టిడబ్ల్యుజేఎఫ్‌కు అవకాశం కల్పించాలని లేఖలో వివరించారు. ఈ లేఖ ప్రతిని జిల్లా డిపిఆర్‌వో కి అందజేసినట్లు నాయకులు తెలిపారు. వినతి పత్రం సమర్పణ కార్యక్రమంలో జిల్లా నాయకులు, సంఘ ప్రతినిధులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. జిల్లా పరిపాలన జర్నలిస్టుల హక్కులను గౌరవిస్తూ, సముచిత నిర్ణయం తీసుకుని కమిటీలో టిడబ్ల్యుజేఎఫ్‌కు ప్రాతినిధ్యం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఐక్యత, హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, టీబీజేఎ జిల్లా కోశాధికారి కాసోజు శ్రీధర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, పట్టణ సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, గౌరవరపు జగదీష్, మామిడాల వీరబాబు, ఎలిసెట్టి రామకృష్ణ బాబు, వంగ పుంగమ గౌడ్, కరాటే వేణు, పాగా యేనా, భాగ్యరాజ్, సందీప్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడిన సిబ్బంధిపై చర్యలు చేపట్టాలు

## -బ్యాంకు ఒత్తిళ్లతో అమాయకులకు ఇబ్బందులు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి24ఉమహిళల పేరుతో అక్రమంగా రుణాలు తీసుకున్న విజేత మండల మహిళ సమాఖ్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండెబోయిన ఉమావతి డిమాండ్ చేశారు. మంగళవారం కారేపల్లిలో జరిగిన ఐద్వా సమావేశంలో ఆమె మాట్లాడుతూ విజేత మండల మహిళా సమైక్య సింగరేణి మండల సిబ్బంది మొట్లగూడెం, పేరేపల్లి, మాదారం, పోలంపల్లి గ్రామ సమాఖ్య ల పరిధిలోని గ్రామాలలోని గ్రూపు సభ్యుల పేరుతో అక్రమంగా సీఐఎఫ్, స్త్రీ నిధి రుణాలు తీసుకున్నారన్నారు. రుణాల మంజూరు చేయించే సందర్భంలో పర్సంటేజీ తీసుకొనటమే కాకుండా ఏకంగా గ్రూపు సభ్యుల పేరుతో రుణాలు తీసుకొని తమే తిరిగి చెల్లిస్తామని నమ్మబలికి కొంతకాలం చెల్లించారన్నారు. అక్రమంగా తీసుకున్న రుణాలను చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులు అమాయక గ్రూపు సభ్యులు కట్టాలని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. గ్రూపు సభ్యులకు చెందిన పోదుపు ఖాతాలను హోల్డు లో పెట్టటం, జప్తిలు చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. అక్రమంగా రుణాలు తీసుకున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వారి నుండి రుణాలను రికవరి చేయాలని డిమాండ్ చేశారు. స్వయం సహాయక సంఘాల రుణాలు మంజూరులో పారదర్శకంతా లోపించిందని, డ్వాక్రా మహిళలకు విధివిధానాలను తెలియజేప్పే వారే అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. వీరిపై సరైన అజమాయిషి లేక పోవటమే దీనికి కారణమన్నారు. గ్రూపు రుణాలపై సోషల్ ఆడిట్ నిర్వహించి సింగరేణి మండల పరిధిలో అక్రమాలను వెలికి తీయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత గ్రూపు సభ్యులకు న్యాయం చేయకుండా అందోళన తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐద్వా నేతలు సూరబాక ధనమ్మ, కేశగాని నీలిమ, కరపటి సీతమ్మ, పాయం వరలక్ష్మి, బానోతు సరోజ, బొమ్మల ధనమ్మ, వెంకట లక్ష్మి, రమాదేవి, వెంకటమ్మ, స్వరూప రాణి, పద్మ, కోటమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంకమ్మ తల్లి, తిరుణాళ్ళ మహోత్సవం

## జాతీయస్థాయిలో బండలాగుడు, బండి పూటీ పోటీలు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న అంకమ్మ తల్లి అక్కమ్మ పేరంటాళ్ళ రామలింగయ్య స్వామి తిరుణాళ్ళ మహోత్సవ సందర్భంగా జాతీయస్థాయిలో రెండు కేటగిరీలలో అనగా బండ లాగుడు, బండ పూటి నిర్వహించుసున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ముందుగా వృషభ రాజుల బండ లాగుడు పందాలు 27/02/2026 శుక్రవారం రెండు రాష్ట్రాలు అనగా తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర స్థాయిలో న్యూ క్యాటగిరి ఎనిమిది గంటలకు ప్రారంభమవుతాయని కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ పోటీలో ప్రథమ బహుమతి 50,000 వేలు, ద్వితీయ బహుమతి 40,000 వేలు, తృతీయ బహుమతి 30,000 వేలు, చతుర్ద బహుమతి, 25000 వేలు, పంచమ బహుమతి 20,000 వేలు, షష్టిమ బహుమతి 17,000 వేలు, సప్తమ బహుమతి 15,000 వేలు, అష్టమ బహుమతి 14,400, నవమ బహుమతి 13000 వేలు, దశమ బహుమతి10,000 వేల రూపాయలు, జాతీయస్థాయిలో వృషభ రాజుల జూనియర్స్ అండ్ సీనియర్స్ బండి పూటీలాగుడు పందెములు 28/02/2026 శనివారం ఉదయం 8 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి 50,000 వేలు, ద్వితీయ బహుమతి 40,000 వేలు, తృతీయ బహుమతి 30,000 వేలు, చతుర్ద బహుమతి 25,000 వేలు, పంచిమ బహుమతి 20,000 వేలు, షష్టిమ బహుమతి 17,000 వేలు, సప్తమ బహుమతి 15,000 వేలు, అష్టమ బహుమతి 14,400, నవమ బహుమతి 13000 వేలు, దశమ బహుమతి 10,000 వేలు రూపాయలు గెలుపొందిన వారికి అందజేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు ఈ కింద నెంబర్లను 6300443441,9640854179,6302699583 సంప్రదించాలని కోరారు. ఈ పోటీలో పాల్గొనే వారికి మాత్రమే ఉచిత భోజనం ఏర్పాటు చేసినట్లు కమిటీ వారు తెలిపారు.

# అంకమ్మ తల్లి తిరుణాళ్ళ మహోత్సవ సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**





మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అంకమ్మ తల్లి, అక్కమ్మ పేరంటాళ్ళ రామలింగయ్య స్వామి తిరుణాళ్ళ మహోత్సవము సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వంశపారంపర్య పూజారి వేమిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ ఈనెల 26 వ తారీకు సాయంత్రం 6 గంటలకు మంగళ తోరణంతో తిరుణాళ్ళ మహోత్సవం ప్రారంభమవుతుందని, అదే రాత్రి 8 గంటలకు అంకసేవ, దేవతలు ఊరేగింపు కార్యక్రమం ఉంటదని, 27వ తారీకు ఉదయం 9 గంటలకు జల బిందెలు అదే రాత్రి 8 గంటలకు నడిగావు, 28వ తారీకు ఉదయం 9 గంటలకు జలబిందలు, మధ్యాహ్నం మూడు గంటలకు లగుడి కార్యక్రమం, అదే రాత్రి 8 గంటలకు పూలకప్పెర ఊరేగింపు, ఒకటవ తారీకు బోనాలు, ప్రభల ఊరేగింపు, సుడిమాను ఊరేగింపు, రెండవ తారీకు తెల్లవారుజామున రెండు గంటలకు దీనబండారు కార్యక్రమం తో తిరుణాళ్ళ మహోత్సవం ముగింపు జరుగుతుందని తెలిపారు. వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బలుసుపాటి జయరాజు, ఆలయ కమిటీ సభ్యులు శీలం నరేందర్ రెడ్డి, పెద్దమళ్ళ రాంబాబు, తల్లపు రెడ్డి. వెంకటరెడ్డి, శీలం. నాగిరెడ్డి, నీలం. రవికుమార్, బండారు శ్రీనివాసరావు, కొప్పుల. శివ నాగరాజు, తాళ్లూరి నాగరాజు, వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి, బండి రామకృష్ణ, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా నివారించడంలో అంగన్వాడీ టీచర్స్ పాత్ర చాలా కీలకం

**– జిల్లా సంక్షేమ అధికారి – శ్రీమతి. విజేత.**
**– సీడీపీఓ వీర భద్రమ్మ,**
**– ప్రజ్వల సమన్వయ కర్త సురేష్ కుమార్**



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్, మహిళా శిషు సంక్షేమ శాఖ ఖమ్మం సమన్వయం తో అంగన్వాడీ టీచర్స్ కీ మనుషుల అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్ పైన రెండు రోజుల శిక్షణ కార్యాక్రమం ను జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి విజేత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ.... మానవ అక్రమ రవాణా అనేది ఒక అంతర్జాతీయ సమస్య, ముఖ్యంగా మహిళలు, అమ్మాయిలు దీని బారిన పడుతున్నారు, ప్రేమ పెళ్లి ఉద్యోగం సినిమా అవకాశాలు డబ్బు ఆశ చూపి అమ్మాయిలను మోసం చేసి వేరే ప్రదేశాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహల్లో అమ్మివేస్తున్నారు. అక్కడ వారు అత్యంత దారుణంగా హింస కు గురి అవుతున్నారు. ఒక మహిళా ఇలాంటి వాటిని తట్టుకునే శక్తి ఉంటుందా, ఇలాంటి వాటిని చూసి ఉపేక్షించకుండా వెంటనే రిపోర్ట్ చేయాలి, ప్రతి అంగన్వాడీ టీచర్ అక్రమ రవాణా పై అవగాహనా పెంచుకుని నివారించడానికి ప్రయత్నం చేయాలి అని అన్నారు సీడీపీఓ వీర భద్రమ్మ మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్స్ పాత్ర సమాజ అభ్యున్నతికి ఎంతో అవసరం అని, మన పరిధిలోని మహిళలు, అమ్మాయిలు జాగ్రత్త గా ఉండేలాగా అవగహన కల్పించాలి, ముక్యంగా సైబర్ ట్రాఫికింగ్ ద్వారా సోషల్ మీడియా గేమ్స్ లాంటి వాటి ద్వారా మోసం చేయబడుతున్నారు. ఏదైనా జరిగినప్పుడు భయపడకుండా ఎలా, ఎవరికి సమాచారం ఇవ్వాలి అనేది తెలుసుకుని




అప్రమతంగా ఉండాలని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల వారికి అవగాహనా కల్పించాలి అని అన్నారు ప్రజ్వల సంస్థ సమన్వయ కర్త సురేష్ కుమార్ మాట్లాడుతూ... సంస్థ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అవగాహనా, శిక్షణ కార్యక్రమం లను నిర్వహిస్తున్నము. ఈ శిక్షణలో అక్రమ రవాణా మరియు సైబర్ ట్రాఫికింగ్ ఎలా జరుగుతుంది, అమ్మాయిలను ఎలాంటి హింసకు గురి చేస్తున్నారు అనే అంశాలు, అదేవిదంగా చట్టాలు భారతీయ న్యాయ సంహిత (దీచీూ) ఇమ్మోరల్ ట్రాఫికింగ్ ప్రీవెన్షన్ యాక్ట్ (×ుూూ) పోక్సో యాక్ట్ (ూజుూ) చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ (గజహీూ) జూవెనల్ జస్టిస్ యాక్ట్ (జీజీూ) లాంటి చట్టాలు, 1098 (చైల్డ్ లైన్) 100 (పోలీస్) 181 (మహిళా హెల్ప్ లైన్) 1930 (సైబర్ ట్రాఫికింగ్) ల గురించి వివరిస్తూ అంగన్వాడీ టీచర్సగా సమాజంలో జరుగుతున్న అక్రమ రవాణా నిరోదానికి సమాజ జాగృతి సంఘాలను ఏర్పాటు చేయాలనీ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో సూపర్ వైజర్ లు.... ప్రజ్వల సిబ్బంది అనిల్ కుమార్, మితాళి రాజ్ ఖమ్మం అర్బన్ ప్రాజెక్ట్ లోని అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన జీడి.హన్సిని (లక్కీ)

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



ఖమ్మం నగరం గుట్టల బజారుకు చెందిన జీడి.హన్సిని హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్లో 12వ తరగతి చదువుతుంది. తన చిన్నతనం నుండి సర్దార్ పటేల్ స్టేడియంలో కోచ్ అక్బర్ అలీ వద్ద శిక్షణ తీసుకొని తన క్రీడా ప్రతిభతో అంచెలంచెలుగా ఆడుతూ వరుసగా మూడు జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో ఆడి జాతీయ స్థాయి క్రీడాకారిణిగా ఎదిగింది. ప్రస్తుతం ఈ నెల 24 నుండి మార్చి 1 వరకు హుగ్లీ (పశ్చిమ బెంగాల్లో) వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియ వారు నిర్వహించే 46వ జాతీయ సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనది. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల అధికారి తుంబూరు సునీల్ కుమార్ హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ పార్వతి రెడ్డి కరస్పాండెంట్ రవి మారుత్ మరియు స్టేడియం కోచ్ లు తల్లిదండ్రులు స్థానిక పెద్దలు హన్సినీ అభినందించారు. రాబోయే రోజుల్లో మరింత ఉత్తమ ప్రతిభ కనబరిచి భారత వాలీబాల్ జట్టులో స్థానం సంపాదించాలని కోరారు.

# పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్లు పూర్తిచేయాలి

**ఖమ్మం 36 డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రాం మోహన్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్..!**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



ఈ తెలంగాణ రాష్ట్రంలో ఆసరా పెన్షన్లు కోసం వయోవృద్ధులు, దివ్యాంగులు ఒంటరి మహిళలు ఎదురుచూస్తున్నారని 25 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, గతరెండేళ్లలో 2 లక్షల పింఛన్లు రద్దు చేయబడ్డాయని. దరఖాస్తుదారులు ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని.కొత్త పింఛన్లు ఇవ్వకుండా పాత పింఛన్లను పెంచకుండా. 2023–24 లెక్కల ప్రకారం 44,49,767 పింఛను దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని. 2024, 2025లో రెండు దఫాలుగా కొత్తగా 24.88 లక్షల దరఖాస్తులు స్వీకరించారని. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు ముందు హామీల లో దివ్యాంగుల ఆసరా పింఛన్లను రూ.6,116కు, మిగతా పింఛన్లను రూ.4,116కు పెంచుతామని హామీ ఇచ్చి ఇప్పుడు ఇబ్బంది పెడుతున్నారని,. అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఆసరా పింఛన్లు ఇవ్వాలి పాత పెన్షన్లను పెంచాలని , ఖమ్మం 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రాం మోహన్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,

# కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ గారి విగ్రహా విష్కరణ సభను జయప్రదం చేయండి

**–సిఐటియు జిల్లా నాయకులు బోడబట్ల సుదర్శన్**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



అమరజీవి కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ నాలుగు దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకుడు తన జీవితాన్ని విప్లవోజమానికి అంకితం చేసిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటి జిల్లా నాయకులు సుదర్శన్ కోరారు ఈరోజు ఏఎంసి కూరగాయల మార్కెట్ అమాలీల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గ హక్కుల సాధన కోసం సిఐటి నాయకుడిగా నిత్యం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినటువంటి వ్యక్తి ఎర్ర శ్రీకాంత్ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ముందుండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన నాయకుడు శ్రీకాంత్ ఖమ్మం నగరంలో నాయకుడిగా కార్మికుల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించి వాళ్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడినటువంటి వ్యక్తి కామ్రేడ్ ఏరా శ్రీకాంత్ గారు అనారోగ్యంతో గత సంవత్సరం ఏప్రిల్ 6న చనిపోయారు కామ్రేడ్ రా శ్రీకాంత్ గారు మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



శ్రీకాంత్ ఆశయాలని ముందుకు తీసుకుపోయే దానికోసం ప్రజా సమస్యల పరిష్కార పోరాటాల్లో ముందు ఉంటామని తెలియజేస్తూ శ్రీకాంత్ విప్లవ జోహార్లు అర్పిస్తూ ఎర్ర శ్రీకాంత్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఈనెల 28 శనివారం సుభాష్ చంద్రబోస్ సెంటర్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు టూ టౌన్ కన్వీనర్ ఎఎం రెడ్డి అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గొడుగు సైదులు మేడబోయిన సీతయ్య బీరప్ప ఆవుల వెంకటేశ్వర్లు వేముల సత్యనారాయణ రామకృష్ణ రమేష్ నరసింహ తదితరులు పాల్గొన్నారు

# 48 వ డివిజన్ దానవాయిగూడెం పార్క్ ఏరియా వాసులను

**– దుమ్ము, దూళి నుండి కాపాడండి రోడ్ల మరమత్తులు చేయించండి రాస్తారోకో**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**




ఖమ్మం ఫిబ్రవరి,24,2026:– స్థానిక 48వ డివిజన్ దాణాయగూడెం పార్క్ వెళ్లే రూట్లో రోడ్లు అద్వానంగా ఉన్నాయని గుంతలు గుంతలు ఉన్నాయని అందులో దుమ్ము దులి బాగా వస్తుందని దీని సందర్భంగా అక్కడున్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని కొత్త జబ్బులు వస్తున్నాయని ఈ సందర్భంగా టిఆర్ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు తెలియజేసినారు మంగళవారం 11 గంటలకు దానవాయిగూడెం వెళ్లే దగ్గర రోడ్డుపై అర్ధగంట సేపు రాస్తారోకో చేశారు దీనిపై వెంటనే మంత్రి చర్య తీసుకొని మరమ్మత్తులు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, శాభాసు రమణ, గా కృష్ణవంగల వెంకట్ నరసింహ రావు తీషి బాబు రాము తదితరులు పాల్గొన్నారు

# భూదాన్ భూములను స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం

**–భారీ పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలు**
**–ప్రభుత్వానికి సమకూరిన 100 కోట్ల ప్రాపర్టీ**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**

ఖమ్మం నగరం వెలుగుమట్ల ప్రాంతంలో ఉన్న వందలాది కోట్ల రూపాయల విలువైన భూదాన్ ప్రభుత్వ భూమిని రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం స్వాధీనం చేసుకుంది. గత ఎనిమిది సంవత్సరాలుగా పేదలు అక్కడ గుడిసెలు, పక్కా గృహాలు నిర్మించి నివాసం ఉంటున్న నేపథ్యంలో అనేక మార్లు రాష్ట్ర ప్రభుత్వం వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. దాదాపుగా 300 కుటుంబాలు నివాసం ఉంటూ అందులో కొంతమంది కోర్టును ఆశ్రయించారు. గతంలో అనేక మార్లు ప్రభుత్వం అక్కడివారిని ఖాళీ చేసేందుకు ప్రయత్నించినప్పటికీ రాజకీయ నాయకుల ఒత్తిడితో ఆగిపోయింది. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం నుండి అక్కడి



గృహాలను భారీ పొక్లేలతో పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలకు అధికారులు పాల్పడ్డారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపుగా 100 కోట్ల పైన ఆదాయం లభించినట్లు అయింది.

# వ్యక్తి మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించిన అన్నం సేవా ఫౌండేషన్

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అనాసాగరానికి చెందిన ఏటుకూరి కస్తూరమ్మ వయసు 70 సంవత్సరాలు ఏకైక కుమారుడు వెంకటేశ్వరరావు 10 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా కోడలు మనవడు మనవరాలు దగ్గర ఉంటూ ఇటీవల అనారోగ్యానికి గురై తీవ్ర మనోవేదన చెంది రూరల్ మండలం తెల్లారిపల్లి వద్ద సాగర్ కాలువలో పడి మృతి చెందింది. ఖమ్మం రూరల్ మండలం మున్నేటి వద్ద సాగర కాలువ బ్రిడ్జికి మృతదేహం చెత్తకుప్పలో తట్టుకొని ఉండగా ప్రజలు పోలీసువారికి సమాచారం ఇవ్వగా డయల్ 100 కు కాల్ చేయడం తో వెంటనే స్పందించిన పోలీసులు ఘటనా స్థలం వద్దకు చేరుకొని మృతదేహాన్ని బయటకు తీయుట కొరకు ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ కి సమాచారం అందించారు.వెంటనే స్పందించిన అన్నం ఫౌండేషన్ మృతదేహం ఉన్న ఘటనా స్థలం వద్దకు చేరుకొని కాలువ నీటి ప్రవాహం అత్యంత ప్రమాదంగా ప్రవహిస్తున్న తరుణంలో క్రేన్ ద్వారా మృతదేహాన్ని తీయుట కొరకు ప్రయత్నం చేయగా ఆ ప్రయత్నంలో మృతదేహం నీళ్లలో జారిపోయి కాలంలో వెళు




తుండగా అక్కడి నుండి కూడా కాలవ నుండి బయటకు తీసి మృతదేహాన్ని పోలీసులు కుటుంబ సభ్యుల సమక్షంలో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి కుటుంబ సభ్యుల సమక్షంలో మృతదేహానికి చెవులకున్న బంగారు దిద్దులను తీసి కుటుంబ సభ్యులైన కోడలికి అందించారు.ఈ కార్యక్రమం లో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళను సన్మానించిన:-కొమిరిశెట్టి శ్రీధర్



**వైరా సూర్య ఆర్సి :--**

వైరాలో కొమిరిశెట్టి శ్రీధర్ చిట్ఫండ్ కంపెనీ నందు నూతనంగా మొట్టమొదటిసారిగా మహిళా మున్సిపల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కాపా చంద్రకళను మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ను 2 వార్డ్ కౌన్సిలర్ తిరుపతి శివకుమారి12 వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత 13 వ వార్డు కౌన్సిలర్ ముల్లపాటి విజయలక్ష్మిని వారి ఇంటి వద్ద అత్యంత ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ కాప చంద్రకళ మాట్లాడుతూ ఆరో వార్డు ప్రజలు నన్ను గెలిపించి నందు కు ముందు గా కృతజ్ఞతలు తెలియాచేశారు. వైరా మున్సిపాలిటీ అందరి కౌన్సిలర్ల సహకారంతో నెంబర్ వన్ గా ఉంచుతానని పారదర్శకతతో పనిచేస్తామని అవినీతి రహిత పాలన అందించటమే నా ముఖ్య ఉద్దేశం అని ఆమె తెలిపారు వార్డులలో ముఖ్యమైన సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్ మెంబర్లు ఆరుగురు మహిళలు కౌన్సిలర్ గా ఎన్నిక కావడం సంతోషమని జిల్లాలోని లయన్ మెంబర్లు నలుగురు మున్సిపల్ చైర్పర్సన్లుగా ఎన్నికయ్యారని ఈ సందర్భంగా తెలిపారు సేవే మార్గంగా పనిచేస్తూ సమాజంలో ఉన్న ప్రజలకు సేవలందించడం ద్వారానే ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కాబడ్డారని ఆయన అన్నారు. వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ముళ్ల పాటి సీతా రాములు మాట్లాడుతూ మున్సిపాలిటీని జిల్లాలోని





మోడల్ మున్సిపాలిటీగా మునిసిపల్ చైర్మన్ చంద్రకళ సహకారంతో ముందు ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి లగడపాటి ప్రభాకర్ రావు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు చింతోజు నాగేశ్వరరావు పెనుగొండ ఉపేందర్ రావ్ గద్దె నీరజ చెరుకూరి శ్రీనివాసరావు నంబూరి రామా రావు నంబూరి శ్రీనివాసరావు ఏపూరి రాజారావు కొల్లా రాంబాబు కట్ల సురేష్ మిట్టపల్లి శ్రీని వాసరావు శ్రీనివాసరావు సుగ్గల మాధవి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఎం, డిప్యూటీ సీఎంలను మర్యాదపూర్వకంగా కలిసిన

## -ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్..





**వైరా సూర్య ఆర్సి:--**

హైదరాబాద్ సీఎం, డిప్యూటీ సీఎం నివాసాలలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గార్లను మర్యాపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి వైరా నియోజకవర్గ సమస్యలను వారికి వివరించి నియోజకవర్గ అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది.. దానికివెంటనే వారు స్పందించి నియోజకవర్గం అభివృద్ధికి కావలసిన ప్రణాళికలు రూపొందించుకోండి త్వరితగతన నిధులు మంజూరు చేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు... వారు స్పందించి నియోజకవర్గ అభివృద్ధికి సానుకూలంగా ప్రత్యేకమైన దృష్టి పెట్టినందుకు సీఎం కి డిప్యూటీ సీఎం కి ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసినారు.

# 80వేలతో నిర్మించిన చేతి పంపును ప్రారంభించిన ఎనోష్



**కొణిజర్ల సూర్య మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో 80 వేల రూపాయలతో ఏర్పాటుచేసిన చేతి పంపును ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోస్ కుమార్ ప్రారంభించారు .గ్రామంలో నీళ్ళ లేక ఇబ్బందులు పడుతున్నా విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ గ్రామ ప్రజల సౌకర్యం కోసం 80వేల రూపాయలతో నిర్మించి నట్లు తెలిపా రు.ఈ సందర్భంగా సంస్థ వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వెల్త్ ఫర్ నైట్ అధినేత మైకేల్ వైజార్, ఏఐసిసి నాయకులు మెసెక్,వర్ధన్,జీవన్ కుమార్ పాల్గొన్నారు.

# పుర విధుల్లో డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

## -క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాలపై ఆరా






**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణా తరగతుల నాల్గవరోజులో భాగంగా ఐదుగురు జిల్లా అద్యక్షులు బృందం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పాల్గొని వికారాబాద్ ధరూర్ మండలం దోర్నాల గ్రామంలో పర్యటించి ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన, సంక్షేమం, అభివృద్ధి పై గ్రామ ప్రజల అభిప్రాయ సేకరణ, వారి సలహాలు సూచనలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు గద్వాల జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ కృష్ణ,గుడివాడ,కాకినాడ జిల్లా అధ్యక్షులతో కలిసి పాల్గొన్నారు.

# వృద్ధులను ఆదుకుందాం

## -డాక్టర్ కాప మురళీకృష్ణ.

**వైరా సూర్య ఆర్సి :---**





వయసు పైబడిన నిరుపేద వృద్ధులను ప్రతి ఒక్కరు ఆదుకో వాలని వృద్ధాప్యంలో వారికి చేయూతనందించాలని ఫాస్ట్ జిల్లాగవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ పేర్కొన్నారు. వైరాలోని గొల్లపూ డిలో ఉన్న విశ్వాస వృద్ధుల వసతి గృహం నందు లయన్ ఉండ్రు శ్యాంబాబు తండ్రి అయి న ఉండ్రు ఆనందరావు రెండవ వర్ధంతి సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆనందరావు జ్ఞాపకార్థం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమైన వృద్ధుల ను అత్యంత శ్రద్ధగా వారి ఆరోగ్య బాగోగులను ఆశ్రమ నిర్వాహకులు నిరంతరం పర్యవేక్షించాలని ఆయన సూచించారు వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ ద్వారా ప్రతి ఒక్కరు వృద్ధులకు చేయూతను అందించాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో 20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి జిల్లా విజన్ ఐ కేర్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్ గ్రేట్ విజన్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ జాలా మహాలక్ష్మి గ్రేట్ విజన్ క్లబ్ సెక్రటరీ గంగవరపు కిషన్ రాయి కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పేదలను పరామర్శించేందుకు వెళ్తున్న ఎమ్మెల్సీ మధు ను అడ్డుకున్న పోలీసులు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా ఖమ్మం కలెక్టరేట్ సమీపంలోని వెలుగుమట్ల గ్రామంలో పేదల ఇండ్ల కూల్చివేతలను, బాధితుల ను పరామర్శించేందుకు వెళు తున్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ వాహనానికి పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం వారిని 2 టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. పేదలను పరామర్శించేందుకు బయలుదేరిన తనను అక్రమంగా అరెస్టు చేసిన పోలీసుల విధానాన్ని నిరసిస్తూ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎమ్మెల్సీ మధు ఇతర నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, పార్టీ నాయకులూ కూరాకుల నాగభూషణం, =జీజ కృష్ణ, బచ్చు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ క్రమ-శిక్షణతో లక్ష్యాలను సాధించండి

## - రోడ్డు భద్రతా నియమాలను పాటించండి,-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)- జీవితంలో ఎదగాలంటే స్వీయ క్రమ శిక్షణ చాలా ముఖ్యమని, దాని ద్వారా లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. మంగళవారం కొత్తగూడెం సబ్‌డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన "అరైవ్--అలైవ్ అవగాహన కార్యక్రమం 2026"లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ వంటి అంశాలను వివరించారు. ట్రాఫిక్ పోలీసులు ఉన్నా లేకపోయినా ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలను తప్పనిసరిగా పాటించాలని, సివిక్ సెన్స్ కలిగి ఉండాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ వినియోగం, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్‌లోడ్ వలన కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణ అలవాటు చేసుకుని తల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుమారు 3000 మంది విద్యార్థులు వివిధ పాఠశాలలు, కళాశాలల నుండి పాల్గొన్నారు. ముందుగా మిమిక్రీ



కళాకారుడు రమేష్ తన ప్రదర్శనతో విద్యార్థులను ఆకట్టుకున్నారు.

**- సైబర్ నేరాలపై అవగాహనా**

త్వరగా డబ్బు సంపాదించాలని ఆశపడి చాలామంది సైబర్ మోసాలకు గురవుతున్నారని ఎస్పీ తెలిపారు. ఓటీపీ, హనీ ట్రాప్, ఆన్లైన్ ట్రేడింగ్, సోషల్ మీడియా మోసాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చదువుకున్న వారే ఎక్కువగా సైబర్ నేరాలకు బలవుతున్నారని చెప్పారు.

**-గంజాయి వినియోగంపై కఠిన చర్యలు**

గంజాయి సరఫరా లేదా వినియోగం గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. గంజాయి సేవిస్తూ పట్టుబడితే కేసు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. యువత మత్తుకు బానిస కాకుండా తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమం ముగింపులో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వన్‌టౌన్ సిఐ కరుణాకర్, 3 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు రమణారెడ్డి, ప్రవీణ్, రమాదేవి, విజయ, రాకేష్, విజయసింహారెడ్డి, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి వనమా ఆశీస్సులు తీసుకున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన కార్పొరేటర్లు మంగళవారం మాజీ మంత్రి, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావును ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు సాగర్ మల్హోత్రా, గుణ చరిత్, మల్లెల స్వప్న, బత్తుల మధుచంద్, సింధు తపస్వి, గుగులోత్ రాంబాబు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లెల రవిచంద్ర, భట్టు మంజుల, శంకర్, వీరన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ బిఆర్క్‌లో మెరిసిన కృష్ణవేణి ఐఐటీ ,మెడికల్ అకాడమీ



ఖమ్మం సూర్య (ఎడ్యుకేషన్): మంగళవారం ప్రకటించిన ఐఐటీ జేఈఈ మెయిన్స్ సెషన్-1 బి.ఆర్క్ ఫలితాలలో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు.ఏ.శిశిర్ సాయి,-99.82, ఏ.మోక్షిత సాయి-99.10,వి.ఎస్.ఎస్. లక్ష్మీ, -99.62, ఎం.సాయి సాత్విక -96.17, టి.సంతోష్ కుమార్-95.19, ఎం. జస్వంత్ సాయి-94.84 వంటి ఉత్తమ పర్సంటైల్ సాధించారు.జాతీయస్థాయి జేఈఈ మెయిన్స్ పోటీ పరీక్షల్లో అత్యధిక పర్సంటైల్ సాధించిన ద్యార్థులను కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాచవరపు కోటేశ్వరరావు యార్లగడ్డ వెంకటేశ్వర ప్రిన్సిపల్,గుర్రం రామచంద్రయ్య అకాడమిక్ డీన్ ఏలూరి వంశీకృష్ణ ,ఏవో నిరంజన్ కుమార్ అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

# పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

## - మండల బిఆర్ఎస్ నాయకులు

## -రోడ్డు ప్రమాదంలో గాయపడిన అల్లూరి నవీన్‌ను పరామర్శించిన నేతలు



అశ్వారావుపేట ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)- పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని అశ్వారావుపేట మండల బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.మంగళవారం మండలపరిధిలోని గంగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త అల్లూరి నవీన్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. బైక్ పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి గాయపడ్డారనే విషయం తెలుసుకున్న మండల నాయకులు నవీన్ నివాసానికి చేరుకున్నారు.నవీన్‌ను పరామర్శించిన నాయకులు, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గాయాల నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో అశ్వారావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, మండల నాయకులాలు కాసాని నాగ శేష పద్మ, కాసాని చంద్రమోహన్, జజ్జూరపు శ్రీరామమూర్తి, వేదాంతపురం మాజీ సర్పంచ్ శివ శంకర ప్రసాద్ తదితరులు ఉన్నారు. వీరితో పాటు జీవన్ రావు, ఆరేపల్లి గోవింద్, యువజన విభాగం అధ్యక్షుడు మోటూరి మోహన్, గంగాధర్, తగరం హరి, బన్ను, ఉదయ్, ఆనంద్, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎటువంటి ఆందోళన, భయం లేకుండా ప్రశాంత గా పరీక్షలు రాయండి

## - ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మట్టా



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని విద్యార్థినీ, విద్యార్థుల ఒదరికీ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.?"ప్రియమైన విద్యార్థులారా, పరీక్షలు అనేవి మీ ప్రతిభను నిరూపించుకోవడానికి ఒక చక్కని అవకాశం. ఎటువంటి ఆందోళన, భయం లేకుండా ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాయండి. కష్టపడి చదివిన చదువుపై నమ్మకం ఉంచండి. క్రమశిక్షణతో, ఏకాగ్రతతో పరీక్షలు రాసి మీ తల్లిదండ్రులకు, గురువులకు మరియు మన సత్తుపల్లి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తు న్నాను."మీ అందరి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని, మీ లక్ష్యాలను చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాను అని అన్నారు.

# మంచి నీటి సమస్యను తీరుస్తున్న ఎస్డీవై సంస్థ

## - కచ్చితంగా నీటి చేతి పంపులు ఏర్పాటు




పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ మంచి నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి చేతి బోరు పంపులు ఉచితంగా వేసి దాహార్తిని తీరుస్తుంది. మండల పరిధిలో ఉప్పల చిలక ఎస్సీ కాలనీ, లంకపల్లి గ్రామంలో మెయిన్ రోడ్డు నందు బాలికల గురుకుల పాఠశాలలో రూ. 1.60 లక్షలు తో ఏర్పటుచేసిన ఉచిత మంచినీటి చేతిపంపులను వెల్స్ ఫర్ లైఫ్ అధినేత మైకేల్ వైజర్, సిడిఏ కార్యదర్శి, ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిఏ కార్యదర్శి ఏనోశ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని ఉప్పల చిలక, లంకపల్లి గ్రామంలోని బాలికల గురుకుల పాఠశాలలో నీటి సమస్యను స్థానిక ప్రజలు వారి దృష్టికి తీసుకురావడంతో నీటి వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ఉచిత చేతి పంపులను ఏర్పాటు చేశామని తెలిపారు. మండల పరిసర ప్రాంతాల్లో ప్రజల తాగునీటి సమస్యలను గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా ఉచితంగా చేతిపంపులను వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఏఐసిసి జిల్లా నాయకులు కొత్తపల్లి మెషెక్, వర్ధన్, జీవన్ కుమార్ లు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా మేరా యువ భారత్ 'ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం'






ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం జిల్లాలో మేరా యువ భారత్ -- ఖమ్మం (తెలంగాణ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్స్ఛేంజ్ (అంతర్-జిల్లాల యువజన మార్పిడి) ప్రోగ్రాం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 24 నుంచి 28, 2026 వరకు ఖమ్మం పట్టణంలోని హోటల్ సూర్య తేజ ప్రైమ్ లో జరగనుంది. ఈ యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమంలో హైదరాబాద్, ఖమ్మం జిల్లాలకు చెందిన యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

**పర్యావరణ పరిరక్షణ, దేశాభివృద్ధిలో యువతదే కీలక పాత్ర : డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా అటవీ శాఖాధికారి డీఎఫ్ఓ శ్రీ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు.

ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు, ప్లాస్టిక్ నిషేధం వంటి కార్యక్రమాలలో యువత చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే ఎకో-టూరిజం ప్రాముఖ్యతను వివరించారు. దేశాభివృద్ధిలో క్రమశిక్షణ, సామాజిక బాధ్యత కలిగిన యువత పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఇటువంటి యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్స్ ద్వారా వివిధ జిల్లాల యువతీయువకుల మధ్య సాంస్కృతిక ఐక్యత పెంపొందుతుందని, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.అదనంగా, ఇతర జిల్లాల నుంచి వచ్చిన యువతకు ఖమ్మం పట్టణంలోని లకారం ట్యాంక్ బండ్, ఖమ్మం ఖిల్లా (కోట), నగరంలోని పార్కులు, ప్రముఖ దేవాలయాల విశిష్టతను ఆయన వివరించారు.ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర మేయర్ శ్రీమతి నీరజ గారు కూడా హాజరై యువతను ప్రోత్సహించారు. ఈ ఐదు రోజుల కార్యక్రమంలో ఇరు జిల్లాల యువత కలిసి పలు సాంస్కృతిక కార్యక్రమాలు, బృంద చర్చలు, అవగాహన సదస్సులు నిర్వహించ నున్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను హాజరైన అతిథులు అభినందించారు.





# అమెరికా యుధోన్మాదాన్ని సృష్టిస్తుంది

**- సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు**




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

అమెరికా యుద్ధోన్మాదం సృష్టిస్తుందని అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలని, ప్రపంచ కార్మికులకు దిక్సూచి కమ్యూనిస్టు ప్రణాళి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు అన్నారు. పెనుబల్లి మండలం విఎం బంజర్ లో చలమాల సూర్యనారాయణ భవనంలో రేట్ బుక్ డే కార్యక్రమాన్ని మండల కమిటీ సభ్యులు తడికమళ్ళ చిరంజీవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చలమాల విఠల్రావు మాట్లాడుతూ, కారల్ మార్క్స్,ఫెడరేట్ ఎంగిల్స్,రచించిన కమ్యూనిస్టు ప్రణాళిక వెలువడి 1948 ఫిబ్రవరి 21 రోజును రెడ్ బుక్కు డేగా గుర్తుంచుకుంటామని అన్నారు. ఈ చిన్న గ్రంథం ప్రపంచ కార్మికులారా ఏకంకండి...పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అంటూ శ్రామిక వర్గానికి పిలుపునిచ్చి పెట్టుబడిదారీ వర్గాన్ని ఉలిక్కిపాటు గురిచేసిందని అన్నారు. పెట్టుబడిదారీ,దోపిడీ దారుల కబంధహస్తాలలో చిక్కుకున్న, ప్రపంచ శ్రామికులకు కమ్యూనిస్టు ప్రణాళిక ఒక దిశ నిర్దేశించిందన్నారు. అమెరికా పెట్టుబడి దారులకు, ప్రజావ్యతిరేక శక్తులకు, కొమ్ము కాస్తూ ప్రపంచ దేశాల మధ్య యుద్ధోన్మాదాన్ని రెచ్చగొడుతుందని ఆయన విమర్శించారు. ప్రపంచ దేశాల మీద తన ఆధిపత్యం కోసం సుఖాలను వేధిస్తూ బెదిరింపులకు లొంగుబాటు చేసుకొనటం దాడులు చేస్తుందని స్వదేశాలను బందీలుగా చేయడం కోసం బాగుంటుందని, అంతర్జాతీయ న్యాయ వ్యవస్థను, ఐక్యరాజ్యసమితిని కూడా లెక్కచేయకుండా తన సామ్రాజ్యవాద వైఖరిని అమెరికా ప్రదర్శిస్తుందని ఆయన అన్నారు. మన దేశం మీద అమెరికా సుంకాలతో దాడి చేస్తున్నప్పటికీ విశ్వ గురువుగా చెప్పుకునే భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ నోరు విప్పకపోగా అమెరికా విధానాలను ప్రోత్సహించడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఈ రెడ్ డే బుక్ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, మండల కమిటీ సభ్యులు నల్లమల్ల అరుణ్ ప్రతాప్, చలమాల నరసింహారావు, కండే సత్యం, రైతు సంఘం మండల అధ్యక్షుడు చిట్టి మొదుగుల కృష్ణ, సిఐటియు మండల నాయకులు తాండ్ర రాజేశ్వరరావు, వి. రవీంద్ర, డి. వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# భూ పంచాయతీ పరిష్కారం కాలేదని...

**-సెల్ టవర్ ఎక్కి ఓ యువ రైతు హాల్చల్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధి లోని పైనంపల్లి లో భూ పంచాయతీ ని పరిష్కారం చేయటం లేదని ఓ యువ రైతు సెల్ టవర్ ఎక్కి హాల్చల్ చేశాడు.వివరాలు ఇలా ఉన్నాయి.మండలం లోని,చెరువుమాధారం గ్రామానికి చెందిన ఆకుల శ్రీను (38) అనే యువ రైతు కు కుటుంబం నుంచి వచ్చిన భూమి తమ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయటం లేదని...దీని వలన ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు తమకు అందటం లేదని ఆవేదన చెంది.. మంగళవారం సాయంత్రం పైనంపల్లి వద్ద నున్న సెల్ టవర్ ఎక్కాడు.విషయం తెలుసుకుని స్థానిక పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని శ్రీను తో మాట్లాడే ప్రయత్నం చేశారు.రాత్రి 8-గంటల వరకు సెల్ టవర్ పై ఉండటంతో ఆందోళనకరంగా మారింది. సెల్ టవర్ పై చిమ్మ చీకట్లో ఉండటంతో ఏం జరుగుతుందోనని అంతా టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇటు కుటుంబ సభ్యులు స్థానికులు అధికారులు ఫోన్ ద్వారా సంప్రదింపులు జరుపుతున్నప్పటికీ వినకపోవడంతో పరిస్థితి ఉద్ధృతంగా మారింది.తన భూ పంచాయతీని పరిష్కరించే వరకు దిగేది లేదని భీష్మించుకున్నారు. దీంతో అధికారులు సదరు రైతుకు ఎలాంటి




ప్రమాదం జరగకూడదని అగ్నిమాపక శాఖ ఫైర్ ఇంజన్ ను ఘటన స్థలంలో సిద్ధంగా ఉంచారు. పోలీసులు అప్రమత్తంగా అయినారు. ఏం జరుగుతుందోనని ఇటు పైనంపల్లి అటు చెరువు మాదారం గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున ఘటన స్థలానికి చేరుకున్నారు. దాదాపు రెండు గంటల తర్వాత సిల్ట్ ఎవరు దిగడంతో స్థానికులు,కుటుంబ సభ్యులు,అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. నేలకొండపల్లి మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో మొత్తం 225 మంది, సింగారెడ్డిపాలెం గురకుల పాఠశాల కేంద్రంలో 330 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. ఈ కేంద్రాలలో సీసీ కెమేరాల నిఘా లో పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థుల నెంబర్ల ను కేటాయించారు.ఏర్పాట్లు ను స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ వి.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. విద్యార్థులకు అవసరమైన తాగునీరు ,మెడికల్ సిబ్బంది ని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు లో ఉందని పేర్కొన్నారు. మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాసుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



# టీబీ రహిత తెలంగాణ కోసం కృషి చేయాలి

**-జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్.సుబ్బారావు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



టీబీ రహిత తెలంగాణ కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్.వి.సుబ్బారావు సూచించారు.మండలం లోని బైరవునిపల్లి గ్రామంలో మంగళవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ను నిర్వహించారు.ప్రత్యేక వైద్య శిభిరం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో క్షయ వ్యాధి లేకుండా చేయాలని సూచించారు. అందుకు ప్రతీ ఒక్కరూ టీబీ పై విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు.క్షయ వ్యాధి పై ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోగులకు ఉచితంగా.. ముందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. క్రమం తప్పకుండా వాడితే వ్యాధి నివారించవచ్చునని అన్నారు.జిల్లాలో పూర్తిగా క్షయ నివారణ కేంద్రంగా గుర్తింపు పొందాలని సృష్టించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు, మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ సన,ఉప సర్పంచ్ ఆలేటి మహేష్, పంచాయతీ కార్యదర్శి రవి,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.